# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 9, జనవరి 2025 | 16 పేజీలు


## జానపద కళలను ప్రోత్సహించాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి

2లో..



# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

- నేటి నుండి నడపనున్న బస్సులు
- ప్రత్యేక బస్సులు నడిపేందుకు అధికారుల నిర్ణయం
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

**ప్రభాతవార్త, కరింనగర్ :** మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత బస్సుల్లో రద్దీ పెరిగింది. ముఖ్యంగా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులు రద్దీగా ఉంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రయాణికులు నిలబడి ప్రయాణిస్తున్నారు. కొందరు ప్రయాణికులు తప్పని పరిస్థితుల్లో డీలక్స్, గరుడ తదితర బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుంది. రద్దీని గుర్తించిన ప్రభుత్వం అదనపు బస్సులను ఆయా డిపోలకు కేటాయించింది. అయినప్పటికీ రద్దీ మాత్రం తగ్గటం లేదు. రోజురోజుకు అవసరాలు పెరుగుతుండడంతో ప్రయాణించే వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తుంది.ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఉద్దేశంతో బస్సుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండడంతో ముందస్తుగా ప్రభుత్వము, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడిపేందుకు నిర్ణయించారు. ఈనెల 11 నుండి 17 వరకు ప్రభుత్వము సంక్రాంతి సెలవులను ప్రకటించింది. వివిధ ప్రాంతాల నుండి స్వగ్రామాలకు చేరుకుంటారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ తమ ప్రాంతాలకు చేరుకునేందుకు బస్సుల్లో ప్రయాణిస్తారు.



## స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి



16వ పేజీలో...

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకై
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సిఎం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
రాష్ట్రంలో స్వశక్తి మహిళా సంఘాలచే 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రజా భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్‌తో కలిసి మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్..

### లడ్డూ తయారీ కేంద్రంను
## తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:
శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు..



16లో..

### ప్రభుత్వ ఆసుపత్రిలో
## మెరుగైన సేవలు

జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి కే. ప్రమోద్ కుమార్ అన్నారు.మెటుపల్లి మండలం లోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



6లో..

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

మొదటి పేజి తరువాయి..

అంతేకాకుండా సంక్రాంతి పర్వదినానికి తమ స్వగ్రామాలకు, పట్టణాలకు చేరుకునేందుకు బస్సులు అవసరం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారంతా తమ తమ ప్రాంతాలకు చేరుకుంటారు. వరుస వాహనాలు ప్రయాణిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ తమ ప్రాంతాలకు సంక్రాంతి పర్వదినానికి చేరుకుంటారు. నేటి నుండి ఈనెల 13 వరకు ప్రత్యేక బస్సులు నడుస్తాయి. ఆ తర్వాత తిరిగి 15వ తేదీ నుంచి 20 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలను చేర్చేందుకు ఆర్టీసీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసిన నేపథ్యంలో చార్జీలు పెంచుతారా అనే విషయమై నేటికి నిర్ణయించలేదు. రద్దీ ప్రకారం బస్సుల సంఖ్యను పెంచనున్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్ బస్టాండ్ వద్ద జిల్లాకు చెందిన ఇరువురు డిపో మేనేజర్లతో పాటు డిప్యూటీ ఆర్ ఎం స్థాయి అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి..

**కలెక్టర్ ప్రావీణ్య**

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకుగాను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రభుత్వ బాలిక ఉన్నత లష్కర్ బజార్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు కిచెన్ షెడ్, త్రాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి మరియు సరిపడు భోజనం అందించడం జరుగుతుందా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శ్రీమతి ఉమను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించేందుకుగాను ప్రణాళికతో కూడిన విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు తగు సూచనల చేయాలని ఆమె తెలిపారు ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతైనా అవసరమని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రాంగణం ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపరిటెంట్ ఇంజనీర్ వెంకటరమణ తో కలిసి స్థల పరిశీలన ఏర్పాటు గావించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మండల విద్యాశాఖ అధికారి నెహ్రు తదితరులు పాల్గొన్నారు





# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ క్రైమ్,8 జనవరి, ప్రభాతవార్త :**

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ లోభాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు నర్సంపేట పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు. రోజు వారి కేసులతో పాటు గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో వున్న ఎస్సీ,ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చోరవ చూపించాలని, నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు



వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి ఏసీపీ కార్యాలయము ప్రాంగాణంలో మొక్కలను నాటారు, ఈ తనీఖీలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఈ. ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసిపి కిరణ్ కుమార్ ,నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి రమణ, చంద్రమోహన్, ఎస్.ఐ లు అరుణ్ కుమార్, రవి , మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో ఎం. విద్యులత



**శాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:**

శాయంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని హన్మకొండ జిల్లా జెడ్పీ సీ ఈ వో ఎం.విద్యులత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో రిజస్టర్లు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఎంపీడీవోతో సహా అందరు ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాయంపేట మండలం గతంలో వరంగల్ జిల్లా జడ్పీలో ఉండేదని నూతనంగా హన్మకొండ జిల్లా జడ్పీలో ఇటీవల చేర్చారని పేర్కొన్నారు. అనంతరం తహరాపూర్ లోని నర్సరీని పరిశీలించారు. మొక్కలకు ఉదయం సాయంత్రం నీళ్ల పట్టించాలని నిర్వాహకులకు తెలిపారు.జూన్ నాటికి మొక్కలను సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జడ్పీ సీఈవో సిసి మానస, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఓ అనిత, తహరాపూర్ పంచాయతీ కార్యదర్శి కె. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-మధ్యాహ్న భోజనం పటిష్టంగా నిర్వహించాలి**

**-పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి**

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధచూపి ఉన్నత మార్కులు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజిల్లా ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఎంఇఒ లతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ ల సమావేశం నిర్వహించారు.



అనంతరం ఆయా మండల వారీగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ జెడ్ పి హెచ్ హై స్కూల్ కేజీవీబీ కంప్లెక్ హై స్కూల్లో ఏ బి సి డి కేటగిరి వారిగా పిల్లలలో సి డి కేటగిరి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి రాయడం చదవడం రాని పిల్లలపై ప్రత్యేక తరగతులు తీసుకుంటూ. శ్రద్ధ వహించాలని తెలిపారు. అలాగే మిడ్ డే మీల్స్ పరంగా ఎంఈఓ లు ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుతోపాటు ఫుడ్ పరంగా ఎప్పటికప్పుడు మీ స్కూల్స్ ను విజిట్ చేస్తూ భోజనాన్ని స్టోర్ రూమ్ గదిని తనిఖీ చేయాలని ఆదేశించారు. టీచర్స్ సిలబస్ చెప్పే విధానంపై ఎంఈఓ లు తరగతి గదులకు వెళ్లి స్వయంగా ఉపాధ్యాయులు చెప్పే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే జిల్లాలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరుగుకుండా పక్కాగా మిడ్ డే మిల్స్ మెనూని అమలు చేయాలని దేనికి పూర్తిస్థాయిలో ఎంఈఓ లు , ప్రధాన ఉపాధ్యాయులు, ఏప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సారి జిల్లాలో పదవ తరగతిలో అన్ని ప్రభుత్వ స్కూల్ రెసిడెన్షియల్ కేజీవీబీ హాస్టల్లో 100 ఉత్తీర్ణత శాతం సాధించాలని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో, జిల్లా విద్య అధికారి రాము, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్‌ప్లాంట్‌కు ఖాళీ స్థలాలను గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో ఖాళీ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, అన్ని మండలాల తహసీల్దార్ లతో సోలార్ పవర్‌ప్లాంట్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, రేషన్‌షాపులు తదితర అంశాలపై బుధవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో ఖాళీస్థలాలను గుర్తించాలని, మొత్తం జిల్లాలో గల77సబ్ స్టేషన్‌లలోని 2కి.మీల పరిధిలో 1మెగావాట్ కు 5ఎకరాల భూమిని గుర్తించాలని, ఈమేరకు మొత్తం 150ఎకరాల ఖాళీ భూములను గుర్తించాలని సూచించారు. అలాగే నీటిపారుదలశాఖ పరిధిలోగల ఖాళీస్థలాలను గుర్తించి మండల, గ్రామాల వారీగా ఎంతభూమి ఉంది అనే పూర్తివివరాలతో రేపటిలోగా నివేదిక సమర్పించాలని ఎస్డీసీలు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, నీటిపారుదల, విద్యుత్, అటవీశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి అన్ని మాడ్యూల్స్‌లోని ఏదైనా టెక్నికల్ సమస్యలు, ఉపయోగించే విధానంలో కలిగే సమస్యలు, మరింత అభివృద్ధికిగల సూచనలతో మండలాలవారీగా సమస్యలతో పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా కుల, జనన, ఆదాయపత్రాల జారీకి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రాన్ని వినియోగించుకునేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే అందుకు అనుగుణంగా పత్రాలజారీని వేగవంతం చేయాలని, గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60వేల సీట్లకు గాను కామన్ ప్రవేశ పరీక్షకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో బ్యానర్‌లను ఏర్పాటు చేయాలని వెల్లడించారు.అలాగే రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, వాటిల్లోని రిజిస్టర్‌లను, రికార్డుల నిర్వహణను సక్రమంగా, నిత్యం పర్యవేక్షించాలని, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠినచర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ గూగుల్‌మీట్ లో నీటిపారుదల, విద్యుత్, అటవీ శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎంపిక కాబడ్డ దివ్యాంగులకు ఉపకరణాలను ఎమ్మెల్యేతో కలిసి అందజేసిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్‌లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంప్‌లో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువగల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేశామని, ఎంపికైన వారికి నేడు 27లక్షల విలువజేసే వివిధ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంప్ నిర్వహించి, ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్‌లో ఉంటే వారిని గుర్తించి వారికి అవసరమైన పరికరాలను పంపిణీకి చర్యలు చేపడుతామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందించేందుకు నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక నిర్ధారణ క్యాంప్ నిర్వహించామని, మన పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 190 మంది దివ్యాంగులను ఎంపిక చేశామని, వారికి నేడు అవసరమైన పరికరాలను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడు మృతి

తంగళ్ళపల్లి,జనవరి 8,ప్రభాతవార్త:
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రాజా ప్రఫుల్ల రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద ఓ వ్యక్తి విద్యుత్ స్తంభానికి ఢీకొని మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మండేపల్లి గ్రామానికి చెందిన సురకాని మని తేజ అనే వ్యక్తి మండేపల్లి నుండి తంగళ్ళపల్లి వైపు వెళ్తుండగా ప్రఫుల్ల రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పొలంలో ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొంది.దీంతో మని తేజకు తీవ్ర గాయాలు కాగా అక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య రాధిక,రెండు సంవత్సరాల కొడుకు రిశివర్ధన్ ఉన్నారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## గంజాయి విక్రయేత అరెస్ట్

పెగడపల్లి, ప్రభాతవార్త:
గంజాయి విక్రయేతను అరెస్టు చేసే రిమాండ్ పంపినట్లు మల్యాల సిఐ నీలం రవి, పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండలంలోని నరసింహుని పేట గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు కిలో గంజాయితో పెగడపల్లి పోలీసులకు గత రెండు రోజుల క్రితం పట్టుబడగా అట్టి నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి వారిని విచారించగా ఇంద్రవెల్లి మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన అనక సురేష్ దగ్గర విక్రయించినట్లు వారు తెలుపగా నిందితుడు సురేష్ ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరిగిందని మల్యాల సిఐ నీలం రవి తెలిపారు.

## బాల్యంలో పని చేయడం వల్ల భవిష్యత్ ప్రమాదంలో పడుతుంది

- బిసిఐ ఆధ్వర్యంలో బాల కార్మికుల నిర్మూలన అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త.



బాల్యంలో పని చేయడం వల్ల భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని బిసిఐ క్షేత్ర పరిశీలకులు చెల్కల యుగేందర్, మధూకర్ అన్నారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం డబ్ల్యూడబ్ల్యూ ఎఫ్‌బిసిఐ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు బాల కార్మికుల నిర్మూలన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిసిఐ వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బాల కార్మికుల సమస్య ఒక పెద్ద సవాలుగా మారిందని, బాల కార్మిక నిర్మూలనకు పాఠశాలలు, పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ముఖ్యమైన పాత్ర పోషించాలని తెలిపారు. ప్రమాదకరమైన పనుల్లో పిల్లలు పాల్గొనవద్దని, వారి ఆరోగ్యం, భవిష్యత్ అంధకారంలో పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ.ఓదెలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గల్ఫ్ కార్మికుడు మృతి

మేడిపల్లి, ప్రభాతవార్త:
భీమారం మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన భగవత్ రాజు (28)మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో ఓ టిప్పర్ ఢీకొంది. అప్పుడే ఈ ప్రమాదంలో రాజు తలకు తీవ్రం కాగా అటు నుండి వస్తున్న వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ , జీర్ప్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్, రఘు లక్ష్మణ్ , 108కు ఫోన్ చేసి హాస్పిటల్ కి తరలించగా హాస్పిటల్ లో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు రాజుకు రెండు సంవత్సర కుమారుడు ,భార్య ఇప్పుడు గర్భవతి తో ఉంది. విషయం తెలిసిన ఎస్ఐ శ్యామరాజ్ సంఘటన స్థలాని కి ప్రమాద తీరును పరిశీలించి, కుటుంబ సభ్యులకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై ఏఎస్పీ

విచారచందుర్తి,జనవరి08:
ప్రభాతవార్త చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో పురుగుల నర్సవ్వను కులం పేరుతో దూషించిన అదే గ్రామానికి చెందిన తిప్పని శ్రీనివాస్, న్యాత రాకేష్, న్యాత రాజు, నీరటి దేవయ్య ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. ఏఎస్పీ వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య ఉన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా ర్త :
కాల్వ శ్రీరంపూర్ మండలంలోని మంగపేట గ్రామ శివారులో బుధవారం ఆటో అదుపు తప్పిడ్రైవర్ మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయిజమ్మికుంట నుండి గోదావరిఖనికి వెళ్తుండగా మంగపేట గ్రామ శివారులో ఆటోకు అకస్మాత్తుగా కుక్క అడ్డం రావడంతో ఆటో అదుపుతప్పి డ్రైవర్ చొక్కారపు శ్రీనివాస్ మృతి చెందాడు ఆయనతోపాటు మరో ఇద్దరు గాయాల పాలయ్యారు స్థానిక పోలీస్ స్టేషన్లో మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు

## బండపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాసం

చందుర్తి జనవరి 8 ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్స వాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, డిసెంబర్ 16వ తేదీ నుండి ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నారు, బుధవారం 24 పాశరవం జరిపారు, ఆలయ అర్చకులు కొడమగుళ్ల శ్రీకాంతచార్యులు వకుల మాల ఆధ్వర్యంలో ప్రతిరోజు వేకువజామున తిరుప్పావై ప్రవచనాలను వినిపిస్తున్నారు, ధనుర్మాస ఉత్సవాల భాగంగా ప్రతిరోజు వేకువ జామునే భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు చేస్తున్నారు, మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలుకుతున్నారు, ఈనెల 12వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు శ్రీకాంతచార్యులు తెలిపారు.

## డివైడర్ ను ఢీకొట్టిన ఆటో

- పలువురికి గాయాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:
హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద బుధవారం తెల్లవారుజామున కూలీలతో వెళ్తున్న ఆటో డివైడర్ ను ఢీకొనగా ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న 13 మంది మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. కందుగుల గ్రామానికి చెందిన వీరంతా కూలీకి వెళ్తున్నారు. గాయపడ్డ మహిళలను 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్య బాధితునికి ఎల్ఓసి మంజూరు

కొనరావుపేట, ప్రభాతవార్త.
కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన డి.నిశాంత్‌కు అనారోగ్య సమస్యతో అత్యవసర చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు విన్నవించగా, తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేక చికిత్స అందించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం నుంచి లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు ఎల్ఓసి మంజూరు చేయించారు. సమస్యను తెలియజేసిన వెంటనే వైద్య ఖర్చులకు ఎల్ఓసి మంజూరు చేయించి చికిత్సకు సహకరించడం పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేకు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:
బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో పత్రికా సమావేశం సందర్భంగా మండలం నాయకుల ఆధ్వర్యంలో అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని మండల సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే గత టీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి ఆహార భద్రత హక్కును కాలరాసే విధంగా 10 సంవత్సరాలు పరిపాలించిన కూడా ఏ ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయలేకపోవడం సిగ్గుమాలిన చర్యగా సిపిఎం పార్టీ భావించడం జరిగింది. ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తిగా కావస్తున్న సందర్భంలో ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేసి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి రూపంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మండల నాయకులు ఎర్ర నాగరాజు, సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, ఆవుల మల్లయ్య, గుడేటి వెంకటరెడ్డి, ఎర్ర నరేష్, కదుదుల రవి, పెంతల యాదిరెడ్డి, అనుమల లింగయ్య, పెంతల మల్లయ్య, పెద్దల రాయమల్లు, చింతల లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మలకపేట గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య, గర్భకోశ వ్యాధి, చూడి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దూడలలో నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అంజిరెడ్డి, సాహితి, ఎల్ఎస్ఎ కనుకలక్ష్మి, గోపాల మిత్ర సూపర్ వైజర్ రాములు, గోపాల మిత్రులు శ్రీకాంత్, ప్రవీణ్, సూపర్ వైజర్ ముత్యం రెడ్డి, అగ్రహారం డెయిరీ మెనేజర్ రవి, కరీంనగర్ డెయిరీ మలకపేట ఇన్‌చార్జి ఎల్లయ్య, సూపర్ వైజర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సాగర్, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులున్నారు.

## అవార్డు గ్రహీతను అభినందించిన ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన అక్కనపల్లి వినోద్‌కు బహుజన సాహిత్య అకాడమీ బెస్ట్ కరాటే మాస్టర్ నేషనల్ అవార్డు అందుకున్న సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వినోద్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో సన్మానించి, అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు బొర్రా రవీందర్ ఉన్నారు.

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

ఒదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి నీ దర్శించుకున్న ఆల్ఫోర్స్ 55 విద్యాసంస్థలకు అధినేత, విద్యవేత్త పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి .నరేందర్ రెడ్డి ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు అదేవిధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు ఆశీర్వచనాలు అందించినారు అనంతరం ఓదెల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఆల్ ఫోర్స్ పూర్వ విద్యార్థి గట్టు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆల్ ఫోర్స్ విద్య సంస్థల అధినేత .వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టబద్రులకు చేదోడువాదాడుగా ఉంటారని, హైదరాబాద్ తరహాలో ఉత్తర తెలంగాణలో మినీ స్టేడియం కోసం ప్రయత్నిస్తానని అలాగే అదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు జిల్లా లలో ఉన్న గ్రంథాలయాలను మెరుగు పరుస్తానని కాంట్రాక్టు, ప్రభుత్వ ఉద్యోగులకు మంత్లీ పే స్కేల్ ఉండేటట్టు జూన్ జూద వరకు చేస్తారని అదేవిధంగా పట్టభద్రులు అన్ని రంగాల్లో ముందు ఉండేటట్లు చూస్తానన్నారు ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి మునిందర్, తాలపర్తి తిరుపతిరావు, గట్టు యాదవ్, హరిహర ట్రేడర్స్ ఏంబాడి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ అంకం రమేష్, బ్రహ్మచారి, బోడకుంట రాజేశం, పల్కపాటి రాజేశం, కొలనూరు మాజీ ఎంపిటిసి దొడ్డే శంకర్, విద్యావేత్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో టెక్నోవా 2025

**- 400 సైన్స్ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్ టెక్నోవా 2025 కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం 21వ డివిజన్ కార్పొరేటర్ అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్, విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సైన్స్ టెక్నోవా కార్యక్రమంలో విద్యార్థులు 400 సైన్స్ ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో ఎల్లంపల్లి డ్యాం మోడల్ ఉన్నది ఉన్నట్లుగా గేట్లు, నీటి ప్రవాహం కళ్లకు కట్టినట్లు చూపించారు. అదేవిధంగా స్కూల్ నుంచి దాదాపు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్టిపిసి పవర్ ప్లాంట్ చిమ్నీలు పెరిస్కోప్ ద్వారా చూసే విధంగా ప్రదర్శన తయారు చేశారు. అదేవిధంగా రాకెట్ లాంచర్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహద పడుతాయని, అంతేగాకుండా వారు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల హెడ్‌మాస్టర్ నోయల్ జోసెఫ్ అధ్యక్షతన జరగగా, విశ్వ భారతి విద్యా సంస్థల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఇన్‌ఛార్జి హెడ్ మాస్టర్ ఆశలత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఎదుట మహిళ బైండోవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని జాఫర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన సాధన వేణి లక్ష్మి గుడుంబా విక్రయిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది బుధవారం పట్టుకున్నారు మహిళను స్థానిక తహసిల్దార్ ఎదుట చేశారు మహిళపై కేసు నమోదు చేసినట్లు తాసిల్దార్ వకీల్ తెలిపారుకార్యక్రమంలో సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్స్ బీర్బల్, సంతోష్ సుమలత పాల్గొన్నారు

## ట్రాఫిక్ నియమాలపై పోలీసుల అవగాహన

-సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి

కోరుట్ల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణ నంది చౌరస్తా నుండి కార్గిల్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు గౌతమ్ మోడల్ స్కూల్ విద్యర్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు తప్పక పాటించాలని, మైనర్ లు వాహనాలు నడపకూడదన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఈకార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రామచంద్రం గౌడ్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, గౌతమ్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరం

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్రంలోని గురుకులాల్లో తరుచూ ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం బాధాకరమని, నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ అన్నారు. కరీంనగర్ నడిబొడ్డున గల శర్మానగర్‌లో గల మహాత్మ జ్యోతి రావు పూల బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఈ ఘటన బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. గురుకులాల్లో ప్రధానోపాధ్యాయులు, కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి గురుకులాల విషయంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కరీంనగర్‌లో జరిగిన ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సింగరేణి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిఎం డి.లలిత్ కుమార్ అధికారులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ క్యాలెండర్‌లను ఆర్జీ 1లోని అన్ని గనులు, ఓసిపి 5, వివిధ డిపార్ట్‌మెంట్ కార్యాలయాల్లో పని చేసే అధికారులకు, ఉద్యోగులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థ సాధించిన అభివఅద్ధి, పర్యావరణ పరిరక్షణ పచ్చదనం, ఉద్యోగుల సంక్షేమం, సింగరేణిలో ఉన్నటువంటి అత్యాధునిక యంత్రాల ఫొటోలతో రూపొందించిన క్యాలెండర్ ద్వారా సింగరేణి సాధిస్తున్న అభివఅద్ధి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ డిజిఎం ఆంజనేయ ప్రసాద్, ఎస్టేట్ డిజిఎం కుమార స్వామి, సివిల్ ఎస్ఐ వరప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, క్రాంతి కుమార్, ఎఐటియుసి ప్రతినిధి రాజు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## పలు దుకాణాల్లో పోలీసులు తనిఖీలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో గల అన్ని కిరణా షాపులలో నిషేధిత మాంజా దారంలను అమ్మ కాలను ఆపడానికి అన్ని కిరాణా షాపులలో తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత మాంజా దారాలతో ప్రాణాపాయాలు కలిగే అవకాశాలు ఉన్నాయని ఈ దారాలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఇట్టి దారాలను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

## హమాలి కార్మిక సంఘ నేత లస్మయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

కోరుట్ల, ప్రభాతవార్త:



హమాలీ కార్మిక సంఘ నేత లస్మయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరికి చేద్దామని ఏ ఐ టి యు సి నాయకులు సుతారి రాములు అన్నారు. స్థానిక సంఘ భవనంలో లస్మయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల డివిజన్లోని హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీకి దృష్టికి తీసుకువచ్చి పేద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లస్మయ్య కోరిన పిమట వెంటనే అలమయ్య గుట్ట ప్రాంతంలో పేద వాళ్ళందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమం చేపట్టడం వల్ల రేషన్ కార్డులు లభించింది అని తెలిపారు. లస్మయ్య బాటలో కార్మికులంతా నడవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు కళ్లెం సాయిలు, చిత్తారి రాము శ్రీనివాస్, గంధం దశరథం, రాములు, శ్రీనివాస్, చిత్తరి శ్రీనివాస్, కళ్లెం సాయిలు, గంధం గంగాధర్ కౌన్సిలర్, నూనె నారాయణ, నూనె రోశయ్య ఈర్నాల ఇస్తారు, నూనె పోసేట్టి నూనె రాములు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల సేవాదళ్ ఆధ్వర్యంలో రక్త దానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గంగు అనే పేషంట్ అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం అయ్యింది. ఇట్టి విషయాన్ని కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుపగా, కోరుట్ల సేవాదళ్ సభ్యుడు అన్నాడి ప్రశాంత్ తన రక్తాన్ని 12వ దానం చేసి ఆదుకున్నాడు. రక్త దానం చేసిన ప్రశాంత్ ను హాస్పిటల్ సిబ్బంది, రోగి బంధువులు తదితరులు అభినందించారు.

# రైతులకు సాగునీటి కొరత లేకుండా చూడాలి

**ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రైతులకు సాగునీటి కొరత లేకుండా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్బుధవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఎస్సారెస్పీ డిఇలు ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు...అనంతరం ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల,నీటి నిల్వలు, పంటకాల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు...ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని,జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని, ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వేగవంతం చేసి రైతుల అవసరాలు తీర్చాలని,అధికారులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేయాలని,వారబంధి ద్వారా జోన్ 1,జోన్ 2 లకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విడుదల చేయవలసిన నీటినీ విడుదల చేయాలని,మన ప్రాంతం జోన్ 1 కిందకు రావడం జరుగుతుందని,కొన్ని చోట్ల మోటార్లు పెట్టడం,ఇతరత్రా కారణాలు వలన నీరు అందాల్సినంతక అందడం లేదని,వారబంధీ రోజులను కూడా పెంచాలని కూడా సూచించడం జరిగిందనీ,జంగనాల ప్రాజెక్ట్ గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగిందనీ,గత ప్రభుత్వ పాలకులు వెల్గటూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దికొండ వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని,అదే రంగధాముని పల్లె వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని,ధర్మపురి నియోజకవర్గంలో ఉన్న గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రైతులకు ఎక్కడనుండి నీరు అందించాలి,ఎక్కడి నుండి అందిస్తే మేలు జరుగుతుందో అనే విషయాన్ని ఆలోచించలేదని,ప్రస్తుతం రైతాంగానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జోన్ 2 ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని,గోదావరి నది లిఫ్టుల పై ఆధారపడి సాగు చేసుకునే రైతాంగాన్ని కూడా ఆదుకునే విధంగా గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి,మరియు ముఖ్యమంత్రి దృష్టికి తెలిపారు.ఇట్టి సమావేశంలో రైతుల వారి సూచనలు తీసుకున్నారు. రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అందోళన పడాల్సిన అవసరం లేదు, ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం అని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవసరమేనా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, ఎస్సీ, డి ఇ లు ఇంజనీరింగ్, అధికారులు, ఎలక్ట్రిసిటీ, శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 24న జగిత్యాలకు మంద కృష్ణమాదిగ రాక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు బొల్లరపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న భారీ ప్రదర్శన ఉంటుంది ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈనెల 27న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ ఉంటుందని కావు నజగిత్యాల జిల్లా నుండి జిల్లా లోని ప్రతి గ్రామం నుండి డప్పు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,కళాకారుల జిల్లా కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బిరుదుల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రమేష్ ప్రచార కార్యదర్శి కొల్లూరు సురేందర్, ,రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణు అర్బన్ మండల అధ్యక్షులు బాపురపు గంగన్న,రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువల లక్ష్మణ్,బొల్లరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ విద్యార్థులకు కరాటేలో పతకాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కరాటే పోటీలో శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ విద్యార్థుల పతకాలు సాధించారు..ఇటీవల పరకాల పట్టణం మయూరి గార్డెన్ లో రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో పలు జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు..మెడల్స్ సాధించిన బి శ్రావణ వైభవ్ "కటా" విభాగంలో గోల్డ్ మెడల్ మరియు బి. శ్రీహర్ష"స్పారింగ్"విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు కరాటే మాస్టర్ తిరుమల నరేష్ తెలిపారు...ఈ సందర్భంగా శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్ ప్రిన్సిపల్ ఏ రాజేందర్ అభినందించారు , అనంతరం ప్రిన్సిపల్ రాజేందర్ మాట్లాడుతూ ఆత్మ రక్షణ కొరకు అమ్మాయిలకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని,తమకు తాము కాపాడుకోవచ్చునని అన్నారు.విద్యార్థిని విద్యార్థుల శారీరక ధృఢత్వం,ఆత్మరక్షణ కోసం విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చామన్నారు.. ఈ కార్యక్రమంలో పీఈటి చందు,ఉపాధ్యాయులు బాపు,శ్రీనివాసచారి అతిథులు సందీప్ రావు,విజేతల తల్లిదండ్రులు,కరాటే మాస్టర్ తిరుమల నరేష్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## అంతర్గాం పాఠశాల విద్యార్థినులకు డిఇఓ అభినందన

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జగిత్యాల డిఈఓ శ్రీ రాము గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత పాఠశాలకు విచ్చేసిన డీఈఓ గారు పదవ తరగతి విద్యార్థులకు మార్గదర్శకం చేసి ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రస్థాయి భాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొన్నటువంటి విద్యార్థినులను అభినందించారు. అల్లెపు పూజ 9వ తరగతి, శివరాత్రి శరణ్య 9వ తరగతి విద్యార్థినిలు రాష్ట్రస్థాయి భాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొన్నందుకు శుభాభినందనలు తెలియజేసి ఇంకా ఉన్నత స్థాయి పోటీలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య గారికి పలు సూచనలు చేశారు. ఇందులో సింగు సత్తయ్య ప్రధానోపాధ్యాయులు గారు, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ చీటి భూపతి రావు గారు, ఉపాధ్యాయులు బాలే సరోజ, ఎర్రోజు అనిత,రాజేందర్, ఫక్రుద్దీన్, శరత్, ఫిజికల్ డైరెక్టర్ కొండపలుకుల కోటేశ్వర్ రావు గార్లు పాల్గొన్నారు

## గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ బి ,సత్య ప్రసాద్ సూచించారు. 202526 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగు నూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ బి, సత్య ప్రసాద్ సూచించారు.

# జగిత్యాల వార్త

## ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో పతకాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల లో గత నెలలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్పులో ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థాయిలో నెగ్గి రాష్ట్ర స్థాయికి ఎంపికై డిసెంబర్ నెల 27వ తేదీన హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో స్విమ్మింగ్ లో పదవ తరగతి చదువుతున్న ఎన్ చంద్రమోహన్ ద్వితీయ స్థానం(రజత పతకం ) బాక్సింగ్ లో 9వ తరగతి చదువుతున్న వి అఖిల్ తృతీయ స్థానం( కాంస్య పతకం) పొందడం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి చంద్రకళ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్, శ్రీనివాస్, సురేందర్, మల్లికార్జున్, సంజీవయ్య, పద్మ, విద్యా దేవి, హరిత, అరుణ, రజిని అభినందించారు

## జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్మీడియట్ విద్యాధికారి

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం రోజు ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ బి నారాయణ అకస్మికంగా సందర్శించారు.ఆకస్మిక తనిఖీల పర్యటనల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేయడం జరిగిందనీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. తనిఖీల్లో భాగంగా ప్రిన్సిపాల్,అధ్యాపకులు మరియు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష లలో ఉత్తమ ఫలితాలు సాధించలని అందుకు తగ్గ కృషి చేయాలని మార్గ నిర్దేశం చేశారు.

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులను కలిసిన జగిత్యాల నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

టీఎన్జీవో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు నూతన టీఎన్జీవో డైరీ 2025 ఆవిష్కరణ పిలుపుమేరకు సోమవారం హైదరాబాదులో పబ్లిక్ గార్డెన్ లో జరిగినటువంటి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి టీఎన్జీవోల సమావేశంలో జగిత్యాల జిల్లా నుండి తరలి వెళ్లిన జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగేందర్ రెడ్డి తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణ చందర్ లు టీఎన్జీవో కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగులు ఫీల్డ్ పై ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు

## పశు వైద్య పశుసంవర్ధక శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖలో సబ్ సెంటర్స్ లో పనిచేస్తున్నటువంటి వెటర్నరీ అసిస్టెంట్లు లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ ఫీల్డ్ లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యల వలన పని భారం ఎక్కువైందిన పశు వైద్య శాఖలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి తగు న్యాయం చేయాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్ పశువైద్య పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ కు ప్రిన్సిపల్ సెక్రెటరీ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన సేవలు

జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి కే. ప్రమోద్ కుమార్ అన్నారు.మెటుపల్లి మండలం లోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, గర్భిణి స్త్రీలను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకోవాలని , సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఓపి వివరాలు అడిగి తెలుసుకుని, ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి ,అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మందుల స్టోర్ రూమ్ పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు.ల్యాబ్ ను పరిశీలించి టి హబ్ కు పంపిస్తున్న శాంపిల్, క్షయ వ్యాధి సంబంధిత కేసుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సిబ్బందిని అడిగి తెలుసుకుని, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ఆత్మకూర్,వెలుల్ల లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ సహకారంతో భర్తీ పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తాజా మాజీ సర్పంచ్ సంగం సాగర్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని భర్తీ పూర్ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కృషితో టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఎంపీ కే ఆర్ సురేష్ రెడ్డి నిధుల నుంచి మూడు లక్షలతో గ్రామంలో సిసి డ్రైనేజ్ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివాకర్, సాయికుమార్ కిషన్ గంగాధర్ శ్రీనివాస్ సౌకత్, కరోబార్ రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పట్ల ప్రేమతో మెలగాలి

-ఆర్డీవో ఎన్.శ్రీనివాస్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

వయోవృద్ధులైన తల్లిదండ్రుల పట్ల ప్రేమతో మెలగాలని,వారి సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ కార్యాలయంను కళా నగర్ లో ఆర్డీవో శ్రీనివాస్ ,డి.ఎస్పీ రాములు లు ప్రారంభించారు.అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ, రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను ఆర్డీవో, డి.ఎస్పీ లు ఆవిష్కరించి, సీనియర్ సిటీజేన్స్ కు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు .అనంతరం ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు. మెట్ పల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ.. వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని,దేశ సంపద అని అన్నారు.పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజేన్స్ కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.సీనియర్ సిటీనేజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,ఎం.డి.యాకూబ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శ సౌడాల కమలాకర్, వెల్మల ప్రభాకర్ రావు, ఎం.స్వామి, పబ్బా శివానందం, రాజ్ మోహన్,స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, మనుమయ సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య, మెట్ పల్లి ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి సర్కిల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మేడిపల్లి మండల కేంద్రం వైపు నుండి నిజామాబాద్ వైపు లారీలలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారంతో బుధవారం రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ కలిసి మెట్పల్లి శివారులోని మారుతీ నగర్ వద్ద వాహనములు తనిఖీ చేస్తున్న సమయంలో.. ఎలాంటి అనుమతి పత్రాలు లేని ఇసుక లారీ ని పట్టుకుని, డ్రైవర్ దిలీప్,యజమాని రాజన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఇకనుండి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను లారీలలో గాని ట్రాక్టర్లలో గాని తరలిస్తే, పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని ఎస్ ఐ హెచ్చరించారు.

## బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడి సరికాదు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి సరికాదని,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని,ఇది రాష్ట్ర ప్రభుత్వ పిరికిపంద చర్యగా పరిగణిస్తున్నాం అని మెటుపల్లి బీజేపీ నాయకులు అన్నారు.పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమంజసం కాదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి పనులు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం అన్నారు.లేదంటే రానున్న రోజుల్లో కాంగ్రేస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నాం అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ములు రాజుపాల్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీధర్, కిసాన్ మోర్చా, యువ మోర్చా మండల అధ్యక్షులు మారు జనార్దన్ రెడ్డి, పిసు రాజేందర్ రెడ్డి, డబ్బా రమేష్ , ఏషాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్‌కు తుంగూరు యువకుడు భారీ విరాళం

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన యువకుడు సామాజిక సేవకులు శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్ విశ్వహిందూ పరిషత్ కు ధర్మ రక్ష నిధి కోసం 51,000 ల భారి విరాళం అందించారు. ఈ సందర్భంగా అజయ్ మట్లాడుతూ ధర్మ రక్షణకు తన వంతుగా భాగస్వామ్యం అవడం చాలా సంతోషంగా ఉందని హిందువుగా పుట్టినందుకు చాలా గర్విస్తున్నాను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ధర్మరక్షణకు ఎంతో కొంత సహాయం అందిస్తూ సహకరించాలని ధర్మాన్ని రక్షించినప్పుడే అందరం ఆనందంగా ఉంటామని ధర్మ రక్షణ కంటే గొప్ప కార్యం మరేది లేదని తెలిపారు.

## మెట్‌పల్లి వార్త



## రైతులు పసుపు పంటను ఆరబెట్టి తీసుకురావాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



రైతులు పసుపు పంటను ఆరబెట్టి తీసుకురావాలని నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అధ్వర్యంలో గ్రామలలో ప్రచారం నిర్వహించారు. బుదవారం ఇబ్రహింపట్నం మండలం లోని పలు గ్రామాలలో నిజామాబాద్ మార్కెట్ సిబ్బంది పర్యటన చేసి రైతులకు అవగాహన కల్పించారు. అనతరం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని పసుపు పంటను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అరుగాలం శ్రమించి పండిచిన పసుపు ను మంచిగ ఉడికించి సుక చేసుకుని మార్కెట్ కు తెచ్చి మంచి ధరలు పొందలన్నారు. పచ్చి పసుపు ను అమ్ముకోని నష్టపోవద్దన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి అపర్ణ, సుపర్ వైజర్ వెంకటి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక చేయూత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన ఆకు ఈశ్వర్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు కాగా కరీంనగర్ సన్ షైన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. మానవతా దృక్పథంతో ఇబ్రహీంపట్నం మండల ఫోటో అండ్ వీడియో గ్రాపర్స్ సంక్షేమ సంఘం నుంచి కొందరు ఫోటోగ్రాఫర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సభ్యుల ద్వారా 16500 రూపాయలు వసూలు చేసి కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఈశ్వర్ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు. ఇందుకు సహకరించిన యునియన్ సభ్యులకు ధన్యావాదాలు తెలిపారు. నగదు అందజేసిన వారిలో మర్రిపల్లి మురళి, క్యాతం రాజ్ కుమార్, దాసరి ప్రకాష్, ప్రదీప్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వరం అని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసం సంజీవ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరటానికి అడ్మిషన్ల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ సంజీవ్ మాట్లాడుతూ మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం కోర్సులు ఉన్నాయని, ఆ కోర్సులలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కే. వేంకయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్ పల్లి మండలాల్లో ఒక్కటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందని గుర్తు చేస్తూ, కళాశాలలో అనుభవం గల బోధన బోధనేతర సిబ్బంది ఉన్నారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అందువల్ల మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తుంటి దేవన్న, అకాడమిక్ కోఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఏ.మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య, జూనియర్ అసిస్టెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు తక్షణమే సహాయం అందించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లాలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి భరోసా అందించారు. బుధవారం జిల్లాలోని తంగళ్ళపల్లి మండలకేంద్రానికి చెందిన కంసాని మహేశ్ కుమార్తె సమంత కొద్దిరోజులుగా బోన్ క్యాన్సర్ తో బాధ పడుతున్నారు. దవాఖానలో చికిత్స అందించేందుకు చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి కి చెందిన గోపగాని వీరస్వామి గౌడ్ భార్య లివర్ సంబంధిత అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు తెలిపారు. వారి సమస్యలపై వెంటనే చలించి తక్షణ ఆర్థిక సహాయం కింద కంసాని మహేశ్ కుమార్తె సమంతకు రూ. లక్ష, గోపగాని వీరస్వామి గౌడ్ కు రూ. 50 వేల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. తమకు సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలిపారు.

# సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప**

తంగళ్ళపల్లి,జనవరి 8,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీ, వివేకానంద కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ స్వరూప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నుండి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా సిసి రోడ్డు కు నిధులు కేటాయించి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. నాణ్యతతో రోడ్డును నిర్మించాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ నిధుల మంజూరు కు సహకరించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరైన హై మాస్ లైట్ల ను వివేక నంద కాలనీ లోని రెడ్డి కాలని లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, డైరెక్టర్ శైలజ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, మాజీ ఎంపిటీసీ లింగాల భూపతి, మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, నాయ కులు హారిక రెడ్డి, సుద్దాల కర్ణాకర్, మోర లక్ష్మీరాజం, చెన్నమనేని ప్రశాంత్, రాపల్లి ఆనందం, రెడ్డి పరశురాములు, మారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా అధికారి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట :



మండల కేంద్రములో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు .జిల్లా అధికారిని సిబ్బంది శాలువాతో సత్కరించారు . అనంతరం ఒపి, ల్యాబ్ ,ఫార్మసీ లను పరిశీలించి తగు సూచనలు,సలహాలు చేశారు . అనంతరం ఏ ఎన్ఎం లతో ఎన్ సిడి స్క్రీనింగ్, ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్ మరియు అన్ని ఆరోగ్య కార్యక్రమాల పై రివ్యూ నిర్వహించారు . గ్రామాల్లో ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు . పెద్దలింగపూర్ లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శరణ్య , జీవన జ్యోతి, జిల్లా డీడీఎం కార్తీక్, హెచ్ఈవో లింగం, రమణ , సీహెచ్ వో శాంత , రమణ ప్రసాద్, తారా భాయ్, సూపర్ వైజర్ జవహర్ లు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న లారీ... క్లీనర్ మృతి

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:

చెట్టును లారీ ఢీకొని ఒకరు మృతి చెందగా మరోకరికి తీవ్ర గాయాలైన సంఘటన కరీంనగర్ – వరంగల్ జాతీయ రహదారిపై హుజురాబాద్ మండలం మాందాడిపల్లి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం మాందాడిపల్లి వద్ద బుధవారం తెల్లవారుజామున హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్ లో డ్రైవర్, క్లీనర్ ఇరుక్కుపోయారు. వాళ్లను బయటకు తీసేందుకు హుజురాబాద్ సీఐ తిరుమల్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైర్ రెస్క్యూ సిబ్బందిని పిలిచి క్రేన్ సహాయంతో లారీని పక్కకు తరలించారు. క్లీనర్ తీవ్ర గాయాలతో ఉన్నాడు. వీరిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లారీ క్లీనర్ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటన జాతీయ రహదారిపై జరగటం, క్యాబిన్ లో ఇద్దరు ఇరుక్కోవడంతో వారిని తీసేందుకు దాదాపు గంటకు పైగా ఫైర్, పోలీసు సిబ్బంది కృషి చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కాగా క్లీనర్ మృతి చెందగా డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

## బీజేపీ కార్యాలయం పై దాడి అమానుషం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



బీజేపీ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని తీవ్రంగా నిరసిస్తున్నామని బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సంతోష్ పేర్కొన్నారు . మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు . గత ప్రభుత్వ సంస్కృతినే ఇప్పుడు కాంగ్రెస్ అవలంబిస్తోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం పద్ధతి కాదన్నారు. నియంత పోకడను అనుసరిస్తే దాడికి ప్రతి దాడి కూడా సిద్ధమని హెచ్చరించారు. బీజేపీ పార్టీ కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ దాడిని ఒక పిరికిపందా చర్యగా పేర్కొన్నారు. దాడి సమయంలో కాంగ్రెస్ నాయకులను బీజేపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేయగా వీధి గుండాలుగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయం పైకి రాళ్లు రువ్వి కార్యకర్తను తీవ్రంగా గాయం పరిచారన్నారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసి నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నం చేసిన వారిపై పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు బిజేపి పార్టీ భయపడదని బీజేపీ తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు రోడ్డు మీద తిరగలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మానకొండూర్ నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పరాపు శ్రవణ్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, యువ మోర్చా అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, వర్ధన్, డిక్కీ లు పాల్గొన్నారు.




## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి,జనవరి 8,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి,ఇందిరమ్మ కాలనీ గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, సోషల్ మీడియా ఇంచార్జ్ చోటు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, డైరెక్టర్ పొన్నాల పరుశురాం, నాయకులు లింగాల భూపతి, సుద్దాల కరుణాకర్, పెద్దూరు తిరుపతి, హరిక రెడ్డి, రాపెల్లి ఆనందం, మోర లక్ష్మీరాజం, గడ్డం మధుకర్, శ్రీరం నరేష్ , రెడ్డి పరశురాములు, భాగ్య లక్ష్మి, శ్యామల, లక్ష్మి, చెన్నవేని ప్రశాంత్, గట్టు లింగా రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు క్యాలండర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పిఆర్ టియు క్యాలెండర్ ఆవిష్కరించారు . మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మండల అధ్యక్షులు ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు . 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మేడమ్ సంఘ సీనియర్ బాధ్యులు మోహన్ రెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా భాద్యులు నాగరాజు, సందీప్ రెడ్డి , రాజ్ కుమార్ ,సరోజ ,మంజుల, మధు ,బాబు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వా ర్త

2025 26 విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5 వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆయా గురుకులాలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు ఖాళీల భర్తీకి, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలి దొడ్డి, అలుగునూర్ సీఓఈలలో 9 వ తరగతి లో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి లో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటన జారీ చేశారు. ఖాళీల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 01022025 ఆఖరి తేదీగా ప్రకటించారు. పరీక్ష 23022025న నిర్వహించనున్నారు. అప్లై చేసుకునేందుకు కావలసిన సర్టిఫికెట్లు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, జనన ధృవీకరణ, ఫోటో కావాలి. అభ్యర్థుల సహాయార్థం కలెక్టరేట్ లో సహాయ కేంద్ర అభ్యర్థుల సహాయార్థం సర్టిఫికెట్స్ సత్వరం జారీ చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యలయ పనివేళ్ళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 05 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు . ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు.

# కరీంనగర్‌లో అభివృద్ధి కుంటుపడింది

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనీ కరీంనగర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం నగరంలోని 12, 16వ డివిజన్ లలో ఆయన పర్యటించారు. మొదటగా 12వ డివిజన్లోని వెంకటేశ్వర కాలని కి సంబంధించిన కమాన్ ను ప్రారంభించారు. అనంతరం సాధారణ నిధులు 27 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ తోటరాములు తో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం 16వ డివిజన్ లో పద్మనగర్ జంక్షన్ వద్ద నూతనంగా చేపట్టనున్న ఐలాండ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ బిఆర్ యస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, సీఎం అస్యూరెన్స్ నిధులకింద ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల చొప్పున, సుమారు 350 కోట్లు నిధులను విడుదలచేసి కరీంనగర్ ను అభివృద్ధి చేశారన్నారు. అదేవిధంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ ను అభివృద్ధి చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం అస్యూరెన్స్ నిధులను బంధు చేసిందన్నారు.దీంతో కరీంనగర్ లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అస్యూరెన్స్ నిధులను విడుదల చేసి మధ్యలో ఆగిన పనులను పూర్తిచేయాలని ప్రభుత్వానికి సూచించారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి పది ఎకరాల స్థలం కేటాయించామన్నారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని టీటీడీ చైర్మెన్ కూడా కలిసి ఆలయ నిర్మాణం కోసం సహకరించాల్సిందిగా వారిని కోరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. అదేవిధంగా కరీంనగర్లో 2016 వ సంవత్సరం నుంచి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని, అయితే గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్రహ్మోత్సవాలకు అడ్డుపడి



బ్రహ్మోత్సవాలు నిర్వహించారన్నారు. ఏ విధంగా బ్రహ్మోత్సవాలు చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేది ఉంది, ఇప్పటివరకు ఎలాంటి కార్యచరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు. కరీంనగర్ ప్రజలపై రాజకీయ కక్ష సాధించకుండా అభివృద్ధి చేపట్టాలన్నారు. కరీంనగర్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు.నగరంలో గతంలో కలోత్సవాలు, సినిమా విజయోత్సవాలు చేపట్టామన్నారు. కేవలం రాజకీయంగా కక్ష సాధింపు కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై కేసు నమోదు చేసిందన్నారు. అధికారం ఉన్నదని అంగబలంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని,ప్రభుత్వం మాపై ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తి లేదన్నారు. న్యాయస్థానాలపై అపారమైన నమ్మకం ఉందని, ఈ ఫార్ములా కేసులో కేటీఆర్ కడిగిన ముత్యం లాగా బయటకు వస్తారన్నారు. ఈ ఫార్ములా రేస్ ద్వారా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ని పెంచే విధంగా కేటీఆర్ కృషి చేశారన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన.. ప్రజల కోసం కొట్లాడడానికైనా, జైల్లోకి వెళ్లడానికైనా, సిద్ధమేనని వారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు కలిసి బిఆర్ఎస్ పార్టీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ సునీల్ రావు, నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు, తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, పలువురు బిఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మాజీ ఎంపీ దిష్టిబొమ్మ దహనం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** మానకొండూర్ నియోజకవర్గం లోని అల్గునూర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అట్ల అనిల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక



గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భూదురి దిష్టిబొమ్మను కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని మండలంలో గల అలుగునూర్ గ్రామ ప్రధాన చౌరస్తాలో దహనం చేశారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అట్ల అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం తేవడం లో కీలకపాత్ర పోషించిన కుటుంబం నుంచి మొదటిసారిగా ఎంపీ అయిన ప్రియాంక పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. బీజేపీ ఎంపీని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి గారి పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ఎల్కపెల్లి సిద్ధార్థ, తొర్తి అరవింద్, ఎండీ షారుక్, సముద్రాల అనిల్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, శానకొండ శరత్, జనగం ప్రణయ్, మహేష్ చంద్ర, మండల అధ్యక్షుడు కోండ్ర సురేష్, కర్ర మణికంఠ, అదేపు అజయ్, రాపోలు నవీన్, కర్రవుల సందీప్, మండల ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, వినయ్, సాయి చరణ్, శ్రీకాంత్, సాయి, రాకేష్, అనిల్, ప్రవీణ్, అజయ్, శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

# బిజెపి ఎస్టీ మోర్చా నేతల అరెస్ట్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టీ మోర్చా నేతలను బుధవారం పోలీసులు అడ్డుకొని, అరెస్టు చేసి కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కి



తరలించారు. బిజెపి స్టేట్ ఆఫీసు పై కాంగ్రెస్ దాడిని ఖండిస్తూ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు కరీంనగర్ ఎస్టీ మోర్చా నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కట్ట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీయిజం చేసి ఇలాంటి దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల ఎస్టీ మోర్చ అధ్యక్షుడు ఎస్.అనిల్, వెస్ట్ జోన్ అధ్యక్షుడు ఇస్లావత్ రవి నాయక్, కె. అవినాష్, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

# రెవెన్యూ ఆర్ఐ మీద కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతు

### ఎస్సీ ఎస్టీ కేసు పెడతానని ఆర్ఐ బెదిరించాడని రైతు ఆరోప

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండల ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జక్కుల రాములు అను నిరుపేద సన్న, చిన్న కారు రైతుకు మండల తహసిల్దార్ కార్యాలయం లో మంగళవారం రోజున



ఘోర పరాభవం, అవమానం జరగడంతో దిక్కుతోచని స్థితిలో బుధవారం రోజున కలెక్టర్ గారికి చిగురుమామిడి రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ సంతోష్ మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన నేను బోరు వేసుకోవడం జరిగిందని, అట్టి బావికి వ్యవసాయ పనుల నిమిత్తం కరెంటు సాంక్షన్ కొరకు డీడీ చెల్లించడం జరిగిందని, పాసుబుక్ విధానం మారడంతో మరొకసారి ఆర్ఐ దగ్గరికి సీ ఫారం మీద సంతకం చేయించాలని కరెంటు అధికారులు తెలపడంతో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ దగ్గరికి వెళ్లి సంతకం చేయండి అని కోరగా దురుసుగా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో సంతకం చేయను ఎంక్వయిరీ చేసిన తర్వాత అంటూ నానా బూతులు తిడుతూ ఏం పీక్కుంటావో పీక్కోపో అంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోపో అని నన్ను మానసికంగా వేధించాడని, ఎక్కువ మాట్లాడితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని భయభ్రాంతులకు గురి చేస్తున్న ఇతనిపై శాఖా పరమైన చర్యలతో పాటు ఇబ్బందులకు గురిచేసిన ఇతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్ గారిని ఫిర్యాదులో కోరినట్లు బాధితుడు జక్కుల రాములు తెలిపాడు. ఈ విషయం లో తాను విచారణకు సిద్ధం అని, ఆర్ ఐ తనను తిట్టిన బూతు మాటలకు తగిన ఆధారాలు ఉన్నాయని, గతంలో లంచం అడిగితే ఇవ్వలేదనే కోపం తో ఈ విధంగా వేధింపులకు గురించి చేస్తున్నట్లు రాములు తెలిపాడు.ఆర్ ఐ మీద శాఖాపరమైన మెమో జారీ చేయడం జరిగింది తహసీల్దార్ ఎం రమేష్ ఈ ఇష్యూ మీద సోషల్ మీడియా ద్వారా ఒక మాజీ ప్రజా ప్రతినిధి ఇచ్చిన ఆడియో రూపంలో వచ్చిన కంప్లైంట్ ఆధారంగా ఆర్ ఐ మీద మెమో జారిచేసినట్లు, ఆడియోలో ఉన్న మాటలు నిజమేనా, దానికి తగిన వివరణతో కూడిన సమాధానం ఇవ్వాలని కోరుతూ మెమో జారీ చేసినట్లు తహసీల్దార్ రమేష్ తెలిపారు.

# ఖో ఖో జట్టుకు క్రీడా దుస్తుల పంపిణీ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** వరంగల్ జిల్లా గీసుకొండలో ఈనెల 9 10 11 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషులు మహిళల ఖో ఖో పోటీల్లో పాల్గొనే కరీంనగర్ ఉమ్మడి జిల్లా మహిళల జట్టుకు బుధవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. తిమ్మాపూర్ లోని జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో గత పది రోజులుగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఖో ఖో జట్టు శిక్షణ శిబిర ముగింపు కార్యక్రమంలో క్రీడా దుస్తులను కోరుట్ల కేరళ స్కూల్ కరస్పాండెంట్ .భారీ, గంగాధర్,జ్యోతిబాపూలే పాఠశాల ఆర్ .సి ఓ. అంజలి పాల్గొని క్రీడా దుస్తులను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా మహిళల జట్టు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీలేఖ వసంత ఉమ్మడి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనలు పారిశ్రామిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కళాశాలలు పరిశోధనా కేంద్రాలుగా పరిణమించాలని, పరిశోధనా ఫలితాలను క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్



పమేలా సత్పతి అన్నారు. పరిశోధన ద్వారా కనుగొన్న అంశాలు వ్యాపార, వాణిజ్య సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ అటనామస్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆర్థిక సహకారంతో, క్యాకుంట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎమర్జింగ్ ట్రెండ్స్ , చాలెంజెస్ ఇన్ కామర్స్ , బిజినెస్ మేనేజ్మెంట్ రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూపిఐ చెల్లింపుల్లో భారత దేశం అగ్రగామిగా ఉందన్నారు. యూపిఐ ఆలోచన ఒక చిన్న పరిశోధనా పత్రం ద్వారా పుట్టినదేనని అన్నారు.స్టాక్ మార్కెట్, సోషల్ మీడియా, బ్యాంకింగ్, బీమా రంగంపై సెమినార్ సెమినార్ నిర్వహించడం, పెద్ద సంఖ్యలో సెమినార్ కు హాజరు కావడం గొప్ప విషయమన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి బ్యాంకింగ్ వ్యవస్థ ముఖ్య కారణమని అన్నారు. వ్యాపార అభివృద్ధికి సోషల్ మీడియా ఉపకరిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సు యువ పరిశోధకులకు స్ఫూర్తి నిస్తుందని అన్నారు. కళాశాలల్లో మున్ముందు అన్ని విషయాల్లో సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 146 మంది ఔత్సాహిక పరిశోధకులు రిజిస్ట్రేషన్ చేసుకుని పత్రసమర్పణ చేశారన్నారు. ఒమన్ నుంచి కూడా ఆన్లైన్ లో పత్ర సమర్పణ చేశారన్నారు. ఈ సందర్భంగా కాంపెల్లి అభిరామ్, డా. కంచ తిరుపతి, డా. ఆర్ కిరణ్ కుమార్, డా. ఆర్. వెల్ విజి లను ఉత్తమ పరిశోధనా పత్ర సమర్పకులుగా అవార్డులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్, ఎల్ ఐ సి సీనియర్ మేనేజర్ ప్రసాద్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ పి.నితిన్, టి.రాజయ్య, సెమినార్ నిర్వహణ కార్యదర్శి డాక్టర్ మల్లారెడ్డి, డా. కే సురేందర్ రెడ్డి, అధ్యాపకులు టి. శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# గురుకుల పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడిగా రమణ

**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూర్ మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన పాముల రమణ చొప్పదండి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాముల రమణ మాట్లాడుతూ.. గురుకుల విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి సమస్య పరిష్కారం కోసం



పాటుపడతానని అన్నారు. నా నియమకానికి సహకరించిన పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి, పిల్లల తల్లిదండ్రులకు, కమిటీ సభ్యులందరికీ రమణ కృతజ్ఞతలు తెలిపారు.

# కస్తూర్బా హైస్కూల్ లో సైబర్ అవగాహన

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ప్రతిరోజు పెరుగుతూనే పోతున్నాయని, ఈ యొక్క నేరాల కట్టడికి ప్రతి ఒక్కరు అవగాహన తో ఉండాల్సినటువంటి అవసరం ఉందని సైబర్ నేరాలు, మోసాలపై నిత్యం



జాగ్రత్తలు పాటించాలని చిగురుమామిడి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మీ పేరు పైన పార్సల్ వచ్చిందని, ఆ యొక్క పార్సల్లో డ్రగ్స్ ఉన్నాయని ఆదే విధంగా ఇంటిలిజెన్స్ శాఖ నుండి ఫోన్ చేస్తున్నామని మీ యొక్క సిమ్ కార్డ్ పైన టెర్రరిస్ట్ యాక్టివిటీస్, కేసులు నమోదు కావడం జరిగిందని మిమ్మల్ని అరెస్టు చేస్తున్నామనీ మీరు మాతో వీడియో కాల్ లో ఉండాలని పోలీస్ ఉన్నతాధికారుల లాగా యూనిఫాం వేస్తూ అక్కడనే ఒక కోర్టు లాంటి ప్రాంతాన్ని కూడా వారు చూపిస్తూ మిమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ డిజిటల్ అరెస్టు చేస్తున్నామని మోసం చేస్తున్నారు. చట్టాన్ని అమలు చేస్తున్నటువంటి ఏ సంస్థలు కూడా వాట్సాప్ కాల్, స్కైప్ లాంటి సోషల్ మీడియా సాధనల ద్వారా వీడియో కాల్ చేస్తూ మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామనీ చెప్పే ఎవ్వరు కూడా నమ్మకూడదనీ డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, డిజిటల్ అరెస్ట్ వంటివి నిజంగా లేవని పోలీసు వారు ప్రజలకు సూచనలు జారీ చేయడం జరిగింది. రివ్యూ రేటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్ లాంటి మోసాలకు సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, బ్యాంక్ అధికారులం అంటూ ఫోన్ చేస్తూ ఓటిపిలు అడిగిన, మొబైల్ ఫోన్ లోకి వస్తున్నటువంటి ఏ పి కే ఫైల్స్ లను క్లిక్ చేయవద్దని సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులు సూచనలు జారీ చేయడం జరిగింది.సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 లేదా ప్రభుత్వ వెబ్ సైట్ లో కంప్లైంట్ చేయవచ్చని పోలీస్ శాఖ తెలిపింది ఈ యొక్క కార్యక్రమానికి చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్, ట్రైని ఎస్సై జగదీష్, పోలీస్ సిబ్బంది, చిగురుమామిడి ప్రభుత్వ కస్తూర్బా హైస్కూల్ అధ్యాపక బృందం,100 మందికి పైగా విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

# జానపద కళలను ప్రోత్సహించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్,ప్రభాతవార్త:** జానపద కళలను ప్రోత్సహించాలని, భవిష్యత్తు తరాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవ వేడుకలు కళాభారతిలో బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యేండ్ల తరబడి కళాకారులుగా ఉన్నవారు,వారికున్న అపార అనుభవంతో భవిష్యత్తు తరాలకు కళను నేర్పించాలన్నారు. కళా రంగంలో భవిష్యత్తు తరాలను తయా రు చేయాలన్నా రు.అందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ప్రజలు కళలను ఆదరించా లని, జానపదాన్ని కాపాడాల ని ఆకాంక్షించారు. విద్యార్థులు జానపద కళలను వీక్షించేలా చూడాలని సూచిం చారు. అనంతరం మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ జానపదం జీవించి ఉండా లంటే కొత్త తరం రావాలని ఆకాంక్షించా రు. మిద్దె రాములు వంటి కళాకారుల ను తయారు చేసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రాముఖ్యం ఉన్న కళలను ప్రోత్సహించాలన్నారు. కళాకారులు కళాభిమానంతో తమ సర్వస్వాన్ని ధారపోస్తారని తెలిపారు. సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచేది కళాకారులే అని అన్నారు. కళాకారులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం జానపద వృత్తిలో రాణించిన వారికి కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కారం, యువ పురస్కారాలు, బాల పురస్కారాలు ప్రదానం చేశారు.పలు ప్రాంతాల నుండి హాజరైన కళాకారులు వారి ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాఖ్య అధ్యక్షుడు సదానందం,తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు కృపాదానం, తాడూరి కరుణాకర్, వంగ సురేందర్ పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ పార్కు పనుల పరిశీలన



**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులలో భాగంగా కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ వాటా ధనం దాదాపు పదకొండు కోట్లతో పనులు చేపట్టిన మల్టీ పర్పస్ పార్కు పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్పొరేటర్లతో కలిసి బుధవారం పరిశీలించారు.నాణ్యతలో లోపాలున్నాయని ఇంకా అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు అధికారులకు సూచించారు.ఒత్తిడి ఉన్నప్పటికీ నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి న అవసరం ఉందని గతంలో చేసిన పొరపాట్లు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో నడువదని చూస్తూ ఊరుకోమని కాంట్రాక్టర్ ను ,అధికారులను హెచ్చరించారు.హంపి తియెటర్ వెనక వారసత్వ కట్టడం మల్టీ పర్పస్ పాఠశాల దెబ్బతిని ఉందని దాన్ని కొంత తీర్చి దిద్దాల్సి న అవసరం ఉందన్నారు.సుడా చైర్మన్ వెంట కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,భూమాగౌడ్,సరిల్ల ప్రసాద్ నాయకులు ఎండి తాజ్,ఆర్ష మల్లేశం,కాశెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పెద్దిగారి తిరుపతి,కుర్ర పోచయ్య,దన్న సింగ్,జక్కుల మల్లేశం,జీడి రమేష్, మీరాజ్,బషీర్,సుదర్శన్, ఎల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి,ఈఈ స్మార్ట్ సిటీ ఏఈ తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి 91 లక్షలు మంజూరు



**శంకరపట్నం, ప్రభాతవార్త :**కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా 91 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కృతజ్ఞతగా బుధవారం బిజెపి శంకరపట్నం మండల శాఖ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ 91 లక్షలు మంజూరు చేయించారని జిల్లా స్థాయిలో 11 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించారని గ్రామాల అభివృద్ధి ద్యేయంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి శంకరపట్నం మండలాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కొయ్యడ అశోక్ దాసరపు నరేందర్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, నాయకులు అంతం రాజిరెడ్డి, జంగ జైపాల్, రాసమల్ల శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, పోతునూరి రాజు, మందాడి జగ్గారెడ్డి, బొజ్జ సాయిప్రకాష్, సుదగోని శ్రీనివాస్, బోడ తిరుపతి రెడ్డి, నూనె కొండల్ రెడ్డి, గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన అవసరం :ఎసిపి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** సైబర్ జాగృత దివస్ సందర్భంగా కరీంనగర్ సవరన్ స్ట్రీట్ లో గల ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాల నివారణ కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎసిపి నర్సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రోజురోజుకీ సైబర్ నేరాలు పెరుగుతున్నందున వాటి కట్టడికి, ప్రజలను మోసగించుటకు అవలంబిస్తున్న మోసపూరిత పద్ధతులపై ప్రజలు ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాల్సి న అవసరం ఉందని తెలిపారు. సైబర్ నేరాల భారిన పడకుండా ఉండేలా స్వీయ రక్షణ పొందవచ్చన్నారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటికపుడు వారి నేరం చేసే విధానం మార్చుతూ ప్రజలను మోసం చేస్తూ ఖాతాల్లో వుండే డబ్బును చోరీ చేస్తున్నారని తెలిపారు. బాధితుల్లో ఎక్కువగా అవగాహన లేక వ్యక్తిగత సమాచారం అందించి మోసపోయిన వారే ఉన్నారన్నారు. మీ పేరు పైన పార్సల్ వచ్చిందని, ఆ పార్సల్లో డ్రగ్స్ ఉన్నాయని, టి ఆర్ ఏ ఐ (ట్రాయ్) నుంచి ఫోన్ చేస్తున్నామనీ సిమ్ కార్డ్ పైన టెర్రరిస్ట్ యాక్టివిటీస్, కేసులు నమోదైనవని మిమ్మల్ని అరెస్టు చేస్తున్నామనీ,మాతో వీడియో కాల్ లో ఉండాలని పోలీస్ ఉన్నతాధికారుల లాగా యూనిఫాం ధరించి అక్కడే ఒక కోర్టు లాంటి సెటప్ చూపిస్తూ భయభ్రాంతులకు గురిచేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నామని మోసం చేస్తున్నారనీ వివరించారు. చట్టాన్ని అమలు చేస్తున్నటువంటి ఏ సంస్థలు కూడా వాట్సాప్ కాల్, స్కైప్ లాంటి సోషల్ మీడియా సాధనల ద్వారా వీడియో కాల్ చేస్తూ మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామనీ తెలపవని స్పష్టం చేశారు.అటువంటి కాల్స్ వస్తే మోసపూరితవిగా గుర్తించి వాటిని నమ్మకూడదనీ డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, డిజిటల్ అరెస్ట్ వంటివి లేవని తెలిపారు. రివ్యూ రేటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్ లాంటి మోసాలకు సైబర్ నేరగాలు పాల్పడుతున్నారన్నారు.బ్యాంక్ అధికారులు అంటూ ఫోన్ చేస్తూ ఓటిపిలు అడిగిన, మొబైల్ ఫోన్ లోకి వస్తున్నటువంటి ఎపికే ఫైల్స్ లను క్లిక్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా సాధనాలు అయినటువంటి ఇన్స్టాగ్రాం,ఫేస్బుక్, స్నాప్ చాట్ లాంటి సాధనలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సందేశాలు పంపించినట్లయితే వాటికి స్పందించవద్దన్నారు. స్నేహితుల పేరుతో ఫొటోస్ పెట్టి డబ్బులు అడిగితే వెంటనే పంపించకూడదని, నిర్ధారించుకున్న తర్వాతనే వారికి రెస్పాండ్ కావాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 లేదా వెబ్ సైట్ లో కంప్లైంట్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఇన్స్పెక్టర్ సునీల్, సబ్ ఇన్స్పెక్టర్ జోష్ణ, అధికారులుసిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# మోకాళ్ళ అరుగుదలకు అధునాతన చికిత్స

## డాక్టర్ సునీల్ దాచేపల్లి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రోబోటిక్ జాయింట్ రిప్లేస్ మెంట్ అనే అత్యాధునిక పద్ధతి ద్వారా ఈ మధ్యకాలం లో పేషెంట్లకు చికిత్సను అందిస్తున్నామని సోమాజిగూడ హైదరాబాద్ యశోద హాస్పిటల్ సినియర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ జాయింట్ రిప్లేస్ మెంట్, కీ హోల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి తెలిపారు.బుధవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడారు.... ఇప్పటి వరకు అన్ని కలిపి 18 వేలకుపైగా ఆపరేషన్స్ తాను చేయడం జరిగిందన్నారు.అందులో 500లకు పైగా రోబోటిక్ జాయింట్ రిప్లేస్ మెంట్ సర్జరీలు చేయుడం జరిగిందన్నారు. భారత దేశంలో తాను చేస్తున్న సేవలు గుర్తించి బ్రైటింగ్ టాన్ హాస్పిటల్ ( మాంచెస్టర్ యు.కె) వారు 6 నెలల క్రితం స్పష్ట పథకం, అదేవిధంగా టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ సెన్స్ వారు లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రిప్లేస్ మెంట్ అవార్డును కూడా అందించారని చెప్పారు.మోకాళ్ళ అరుగుదల అనేది రోజు చూస్తున్నదే అని తెలిపారు. అలా వదిలేస్తే, తర్వాతి రోజులలో బాత్ రూమ్ వరకు నడవడం కూడా కష్టం అవుతుందన్నారు. ఇప్పుడు మోకాళ్ళ అరుగుదలకు పలు రకాల చికిత్సలు వచ్చాయన్నారు.మొదటి, రెండు స్టేజీలలో ఇంజక్షన్ తీసుకోవచ్చు,కాని ఆఖరి రెండు స్తేజీలల్లో శస్త్ర చికిత్స మాత్రమే పనిచెస్తుందన్నారు. ఎందుకంటే అప్పటికి మోకాళ్ళలో ఉన్న గుజ్జు మొత్తం పోయి,ఇంకా కొత్త గుజ్జు రావడం జరగదన్నారు. మొకాళ్ళ అరుగుదలను కనుక్కొని శస్త్ర చికిత్స చేసుకోవడం మంచిదన్నారు. మోకాళ్ళ మార్పిడి అనేది ఇండియాలో చాలా సంవత్సరాల నుండి చేస్తున్నామని తెలిపారు.కొత్త కొత్త పద్ధతులు వస్తున్నాయన్నారు. మాములుగా చేతులలో సర్జరీలు చేసినపుడు కొన్ని సార్లు దానిలో అంగిల్స్ తేడా రావచ్చు,కానీ రోబో తో చెస్తే ఖచ్చితంగా, సరైన కెటింగ్ విధానం బాగుంటుందన్నారు. ప్రెషిషన్ చాలా కరెక్ట్ గా ఉంటుందన్నారు. మోకాళ్ళలో అరుగుదలను గుర్తించి మోకాళ్ళ మార్పిడి చేయాల్సి ఉంటుందన్నారు. రోబోటిక్ సహాయంతో మోకాళ్ళ మార్పిడి చేస్తే ఎక్కువ రోజులు మన్నిక ఉంటుందన్నారు.కరీంనగర్ జిల్లాకు చెందిన జగదీష్ చంద్ర,రాజయ్యలకు రోబోటిక్ సర్జరి ద్వారా మోకాళ్ళ ఆపరేషన్ జరిగిందన్నారు. ఆపరేషన్ జరిగిన రోజు నుంచే నడవగలుగుతున్నాము అని చికిత్స తీసుకున్న వారు తెలిపారు.కరీంనగర్ యశోద హస్పిటల్ లో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు..ఈ ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ సిబ్బంది,చికిత్స పొందిన పేషంట్స్ పాల్గొన్నారు.

# చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జ వి ్మ క ౦ ట క ౦ , హుజూరాబాద్ కి చెందిన పిల్లలు లేని దంపతులు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు. కరీంనగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుంచి దత్తత తీసుకోదలిస్తే జిల్లా సంక్షేమ అధికారి, కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గుండాయిజాన్ని అడ్డుకుంటాం

## -- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గుండాయిజాన్ని బిజెపి కార్యకర్తలు అడ్డుకుంటారని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని సంపత్ రావు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు పిరికిపందల చర్య అని, ఇలాంటి దాడులకు బిజెపి కార్యకర్తలు భయపడరని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన మండిపడ్డాడు. బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి దానికి నిదర్శనమని అన్నారు. ఎక్కడో ఎవరో ఏదో అన్నారని బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏదైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య బద్దంగా నిరసన తెలుపవలసిన కాంగ్రెస్ నాయకులు రౌడీలు, గుండాల వలె ప్రవర్తించారని ఆయన ఆక్రోషించారు. ఇలాంటి దాడులు మరోసారి పునరావృత్తమైతే కాంగ్రెస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే ధర్నాలు

**వీణవంక, ప్రభాత వార్త:**

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బిఆర్ఎస్ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా



ప్రభాత వార్త తో హుస్సేన్, కర్ర తిరుపతి రెడ్డి, మధుకర్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు మాట్లాడుతూ.... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ నాయకులు రోడ్ల పై వచ్చి రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండు సార్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఎందుకు రుణమాఫీ చేయలేదని వారు ప్రశ్నించారు. రైతులకిచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఆగిన వారికి త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని వివరించారు. కేటీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. ఈ రేస్ ఫార్ముల కేస్‌లో కేటీఆర్ హాజరై తన నిజాయితీని నిరూపించుకోవాలని అన్నారు. రైతు రుణమాఫీ, బోనస్, రైతు కూలీలకు 6 వేలు కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసిన గణత కాంగ్రెస్ ప్రభుత్వందే అని కొనియాడారు.

# ముగిసిన చివరి మున్సిపల్ పాలకవర్గ సమావేశం

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మున్సిపల్ చివరి పాలకవర్గ సమావేశం బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఈ సమావేశంలో 53 అంశాలను మున్సిపల్ చైర్ పర్సన్ ప్రతిపాదించగా 53 అంశాలకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించారు. పట్టణంలోని ఎల్ఐసీ ఆఫీస్ వద్ద గల పైప్ లైన్ లీకేజీని అరికట్టి ఛాంబర్ ఏర్పాటు చేసేందుకు, మంచి నీటి సరఫరాకు, పారిశుద్ధ్య నిర్వహణ, పారిశుద్ధ్య వాహనాల రిపేర్ వంటి పనులకు నిధులు కేటాయించడానికి ప్రతిపాదించగా పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఇంచార్జి మున్సిపల్ ఏఈ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్వినీ గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. కిషన్ రావు, సీనియర్ సహాయకులు ఎండి. రషీద్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళల పట్ల చిత్తశుద్ధి ఉండాలి

## -- యూత్ కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:**

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసేది లేదని, వారి పట్ల చిత్త శుద్ధి ఉండాలని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీ రమేష్ బీదూరి, ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మలను యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు.



ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం వచ్చాక మహిళల పట్ల, దళితుల పట్ల అనేక దాడులు జరిగాయని, చట్ట సభలకు వెళ్లే నాయకులు మహిళా ఎంపీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏంటని అన్నారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఓవైపు మహిళలను మేము చాలా గౌరవిస్తామని చెపుతుంటే మరోవైపు బీజేపీ నాయకులు మహిళలను అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ పార్టీ, రమేష్ బిదూరీ లు వెంటనే ప్రియాంక గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నుంచి రమేష్ బీదూరిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్, రేణుకుంట్ల సందీప్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బండ నవీన్, శనిగరం తరుణ్ కుమార్, మార్క సురేందర్, చిట్యాల రేవంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, నవీన్, నరేష్, కొండ్ర నాగరాజు, మోరే అజయ్, నాగరాజు, వంశీ, అజిత్, సంపత్, వినయ్, రాజేష్, చక్రి, అన్వేష్, మధు, అజయ్, ఎండి. రామీజ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు రాజకీయ అవగాహన చాలా అవసరం

## -- ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయునిపై ఉంటుందని, పిల్లల భవిష్యత్తు బంగారు మయంగా మారాలంటే విద్యార్థి దశ నుండే పిల్లలకు రాజకీయ, సామాజిక విషయాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ప్రాముఖ్యమని ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నమూనా అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికార, విపక్షాలుగా విడిపోయి వివిధ అంశాలపై శాసనసభలో చర్చించిన మాదిరిగా విద్యార్థులు చర్చించడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుని హోదాలో విద్యార్థిని ముఖ్యమంత్రి పాత్ర పోషించిన విద్యార్థినికి సంధించిన ప్రశ్నలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తో పాటు పాఠశాలలోని ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు, టి. శ్రీనివాస్, బి. ఐలయ్య, జె. సారంగపాణి, బి. భాగ్య లక్ష్మి, ఎస్. రమాదేవి, పిడి శ్రీలత, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



# కెనాల్ లో మహిళ మృతదేహం లభ్యం

**హుజురాబాద్, తెలంగాణ కేసరి:**

హుజురాబాద్ పట్టణ శివారులోని కాకతీయ కాలువలో పెద్ద పాపయ్య పల్లె శివారులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది. కెనాల్ లో లభ్యమైన మృతదేహం వివరాలు తెలియాల్సి ఉంది. మృతురాలు నీలి రంగు చీర కట్టుకుంది. ఆమె వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఎన్పీఎస్, సీపీఎస్ విధానాలను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, గౌరవ



అధ్యక్షులు కట్ట నాగభూషణాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో టాప్రా డైరీ, క్యాలెండర్ ను తహశీల్దార్ కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టాప్రా అధ్యక్షులు మాట్లాడుతూ.... సింగరేణి కార్మికులకు కనీసం 15 వేల రూపాయల పెన్షన్ అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నూతన పీఆర్సీని జూలై 2023 నుండి అమలు చేస్తూ నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్, టాప్రా సభ్యులు బోంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్, రావికంటి రామకృష్ణయ్య, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, సొల్లేటి మల్లారెడ్డి, గొట్టే జమదగ్ని, గంగిశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తౌటమ్ శ్రీహరి, తాళ్లపల్లి రామకృష్ణ, మునిగంటి రవీందర్, ముక్క మొగిలయ్య, చింత సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత డాక్టర్ జీడి అంకూస్ సంస్మరణ సభ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

నేత్రదానంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన నేత్రదాత డాక్టర్ అంకూస్ సంస్మరణ సభ బుధవారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవనంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేత్రదాత డాక్టర్ జీడి అంకూస్ డిసెంబర్ 29న మృతి చెందగా నేత్రదానం చేశారు. ఈ సందర్భంగా సంస్మరణ సభను ఏర్పాటు చేసి, వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చగిరి నరహరి, డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన భార్య కటుకూరి స్వరూప, కుమారుడు సందీప్, కూతుర్లు శిల్ప, రుతీషా సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# గ్రామీణ రోడ్లకు పెద్ద ఎత్తున నిధులు

**ఉనికి కోసం బీఆర్ఎస్ లీడర్ల డ్రామాలు..**
**-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కాచాపూర్ నుండి వడ్కాపూర్,జూలపల్లి వరకు రూ.19.80 కోట్లతో నిర్మాణం తలపెట్టిన రోడ్డు పనులకు బుధవారం రోజున ఎమ్మెల్యే శంకుస్థాపన,భూమి పూజ చేశారు.అనంతరం జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతన ఆరోగ్య కేంద్రానికి అలాగే వడ్కాపూర్ గ్రామంలో పద్మశాలి భవనానికి 5 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి శంఖుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూలపల్లి మండలంలో ఉన్న గ్రామీణ రోడ్లకు పెద్ద ఎత్తున నిధులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే రూ.12 కోట్లతో కాచాపూర్,నిట్టూరు రోడ్డు పనులు చేపట్టినట్టు తెలిపారు.జూలపల్లి వద్ద గల వాగు పై నూతన వంతెనకు 5 కోట్ల రూపాయల నిధులతో టెండర్ కు ఆహ్వానించడం జరిగిందని రాబోయే సంవత్సర కాలంలో వివిధ రోడ్లను అభివృద్ధి చేస్తానన్నారు.అభివృద్ధి పనులతో పాటు రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.గత పది సంవత్సరాల కాలంలో రైతులను, ప్రజలను మభ్యపెట్టి అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్ లీడర్లు ఇటీవల కాలంలో ఉనికి కోసం పడుతున్న పాట్లు చూస్తే జాలేస్తోందని ఆయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి చాటుకోవడానికి రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం, పొలాల్లో నాట్లు వేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసినందుకా,రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున చెల్లించనున్నందుకా బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఏనాడు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని పాపాన పోలేదని బిఆర్ఎస్ లీడర్లపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు.గత పాలకులు కేవలం తమ స్వప్రయోజనాల కోసమే అధికారాన్ని వాడుకున్నారని ధ్వజమెత్తారు.ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రభుత్వంపై ఎన్ని దుష్ప్రచారాలు చేసినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం వారి సంక్షేమం కోసం గ్రామాల అభివృద్ధి కోసం తాను,తమ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, దూళికట్ట సింగల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,దార బోయిన నర్సింగ్ యాదవ్,కొమ్ము పోచాలు,దుగ్యాల శ్యామ్ రావు, కందుకూరి అంజయ్య,బండి స్వామి,మానుమండ్ల శ్రీనివాస్, కోరేపు సంపత్,మహంకాళి అంజయ్య,మల్లెత్తుల కొమురయ్య,కల్లెపల్లి అంజి, లింగయ్య యాదవ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక వసతుల కోసం డబల్ రోడ్డు

**ఎమ్మెల్యే విజయరామరావు.**

ఓదెల ప్రభాత వార్త:



ప్రజల మౌలిక వసతుల కోసం ఓదెల మండలంలోని పోత్కాపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం వరకు 25 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అలాగే ప్రజల మౌలిక వసతుల కోసం 25 కోట్లతో ఈరోజు పనులు ప్రారంభించుకోవడం జరిగిందని ఈ రోడ్డు పనులు తొందరగా లే పూర్తి అవుతుందని అదేవిధంగా పోత్కపల్లి రైల్వే గేట్ నుండి జీలకుంట గ్రామం వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తావని అదేవిధంగా మండలంలోని పోత్కాపల్లి ఓదెల కొలనూర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేస్తానని అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు రోడ్లు మంజూరు చేయడమే కాకుండా వాటి పనులు కూడా జరుగుతున్నాయని వారన్నారు మిగిలిన రోడ్లకు బీటీ రోడ్లు మంజూరు కు కృషి చేస్తానని వారన్నారు ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి బాజీ వైస్ ఎంపీపీ అ్నబాల కొమరయ్య మాజీ సర్పంచులు డాక్టర్ డి రాజన్న అ్లుక రమేష్, పడాల రాజు మాజీ ఉపసర్పంచ్ ్నవగ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి రాజయ్య రాగిడి రవీందర్ రెడ్డి తిప్పారపు సంపత్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ కట్కూరి సమ్మిరెడ్డి,రెడ్డి రజినీకాంత్ సాగర్ రెడ్డి, కసిరెడ్డి మహేందర్ రెడ్డి సిరిశెట్టి రాహుల్ తాళ్లపల్లి శ్రీనివాస్ రాచర్ల రాకేష్ గొర్ల శ్రీనివాస్ గుంటి శ్రీనివాస్ వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూతను అందిస్తా

**సొంత ఖర్చులతో 45 రోజులు విద్యార్థులకు అన్నదానం**

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంత ప్రభుత్వ విద్యార్థులకు తనవంతుగా చేయూతను అందిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు 45 రోజులపాటు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తన వంతు సహకారం కృషి ఉంటుందని అన్నారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతం నుంచి ఉదయం పూట కాలేజీకి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కష్టంగా మారిందని అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇందుకు తాను ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టానని వివరించారు. ఈ కాలేజీ పూర్వ విద్యార్థిగా తాను ఈ స్థాయికి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తున్నట్టు విజయరమణ రావు తెలిపారు. ప్రభుత్వమే ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ కాలేజ్ అభివృద్ధిలో భాగంగా హై స్కూల్ విభాగం కు నూతన భవనాన్ని నిర్మించనున్నట్టు చెప్పారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు సన్నద్ధం అయ్యే స్టూడెంట్స్ కు అవసరమైన పుస్తకాలను అందిస్తానని చెప్పారు. కాలేజీ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలు ఇతర అన్ని రంగాల్లో రాణించడం గర్వంగా ఉందన్నారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించేందుకు స్టూడెంట్స్ కష్టపడి చదవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ప్రిన్సిపాల్, లెక్చరర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో జిఎం బి.వెంకటయ్య సింగరేణి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం విడుదల చేశారు. అనంతరం ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించి ఏరియాను ముందు వరుసలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్‌కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణాధికారి ఎస్.సంతోష్ కుమార్, ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్ తదితరులున్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీలు చించి వేయడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గుర్తుతెలియని దుండగులు ఫ్లెక్సీలు చించివేసిన సంఘటనపై ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారము రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఫ్లెక్సీలు చించి వేసిన సంఘటన పురస్కరించుకొని మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణకు అనుకూలంగా నినాదాలు చేశారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ అయినా ఏబిసిడి అంశం సుప్రీంకోర్టు తీర్పు అమల్లో భాగంగా ఫిబ్రవరి 7 న హైదరాబాద్ నడి ఒడ్డున జరగనున్న" వేయి గొంతులు లక్ష డబ్బులు" కార్యక్రమం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎంపిఎఫ్ కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిఎంపిఎఫ్ కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్, పిఎఫ్, పెన్షన్ అదాలత్ సంబంధించి సమస్యల పరిష్కారానికై సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సిఎంపిఎఫ్ గోదావరిఖని రీజనల్ కమిషనర్ శ్రీహరి పచౌరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంబంధిత సమస్యల పరిష్కార మార్గం, పెన్షన్ చెల్లింపు, పెన్షన్ సెటిల్‌మెంట్, పెన్షన్ల సవరణ, ఎన్‌సిడూబ ్యలె 11 రివైర్డు పెన్షన్ క్లైమ్స్, ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగులు, కాంట్రాక్ట్ వర్క్‌మెన్ సిఎంపిఎఫ్ ఆడిట్ షీట్, కాంట్రాక్ట్ డ్రైవర్లకు సిఎంపిఎఫ్ నెంబర్ల జారీ సమస్య, ఎగ్జిక్యూటీవ్ పెన్షన్ బకాయిలు, కాంట్రాక్ట్ ఉద్యోగి యొక్క మాస్టర్ డేటా సి కేర్స్ పోర్టల్‌లో అప్‌లోడ్ సంబంధిత సమస్యల పరిష్కారం, కొత్తగా చేరిన ఉద్యోగులకు కొత్త సిఎంపిఎఫ్ కేటాయింపు, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగుల పెన్షన్ తదితర విషయాల గురించి కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సిఎంఓఎఐ క్రాంతి కుమార్, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు తదితరులున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక శక్తిగా ఎదగాలి

**మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి మహాలక్ష్మి, జ్యోతి పథకాలతో ప్రభుత్వం మహిళలకు ఆర్థిక చేయూతనందిస్తోంది**

**గంగాధర.. ప్రభాత వార్త..** గంగాధర మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక శక్తిగా ఎదగడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం సహకారం అందజేస్తుంది. చొప్పదండి నియోజక వర్గం లోని మహిళా సంఘాల అభివృద్ధికి సహకారాన్ని అందజేస్తాము. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మరమత్తు పనులను స్వశక్తి సంఘాలకు అప్పగించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతోంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫామ్ ను కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా, మహిళా సంఘాలకే అప్పగించడం జరిగింది. గంగాధర మండలంలో నాలుగు ఎకరాల్లో సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాం, తహసిల్దార్ మండలంలో ఎక్కడైనా నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రపోజల్ పంపిస్తే, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తాం.



గ్రామాల్లో మహిళా సంఘం సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడానికి గ్రామ గ్రామాన అంచలంచెలుగా వివో సంఘ భవనాలను నిర్మిస్తాను. స్వశక్తి సంఘంలోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి చేయూత నందించడానికి .. 10 లక్షల బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం.

# చొప్పదండి వార్త

## గుండెపోటుతో ప్రైవేట్ ఉపాధ్యాయిని మృతి

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణానికి చెందిన ఒక ప్రైవేటు ఉపాధ్యాయిని గుండెపోటుతో మృతి చెందారు ఈ మేరకు తిరునహరి జయ శ్రీ గుండెపోటుతో మృతి చెందారు మృతురాలు 25 సంవత్సరాలుగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఉపాధ్యాయునిగా పని చేసి విద్యారంగానికి ఎన్నో విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు చొప్పదండి మండలంలో జయ శ్రీ ఉపాధ్యాయిని అంటే ఒక ప్రత్యేకత సంతరించుకొని ఉంది ఆమె మృతి పట్ల పలువురు పూర్వ విద్యార్థులు పలు పాఠశాల యాజమాన్యాలు తీవ్ర సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు దిగ్భ్రాంతినివ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు రవిశంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఎస్ వి జె సి విద్యా సంస్థల అధినేతలు ఊట్కూరి మహిపాల్ రెడ్డి మేడ వెంకట వరప్రసాద్ కాంతాల రామ్ రెడ్డి వంగ సంతోష్ రెడ్డి సింహాచలం హరికృష్ణ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ తదితరులు సంతాపం తెలిపారు

## ప్రజల పక్షపాతి వార్త దినపత్రిక

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త** గత 30 సంవత్సరాల నుండి వార్తలను చేరవేయడంలో వార్తాపత్రిక తనదంటూ ప్రత్యేకతలు చాటుకుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు బుధవారం వార్త జాతీయదినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ను వారు ఆవిష్కరించి మాట్లాడారు వార్తాపత్రిక ప్రజల పక్షపాతిగా ఉండి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు రాజకీయ విశ్లేషణలు ఆలోచించే దిశగా ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ నాయకులు మునిగాల చందు గౌడ్ యువజన నాయకులు నల్లాల అఖిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మావురం రాములు రాజేందర్ వార్త దినపత్రిక ప్రాంతీయ కార్యాలయ ఆపరేటర్ ఆవునూరి కృష్ణంరాజు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మీనాక్షి వైద్య సేవలు ప్రశంసనీయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



**చొప్పదండి ప్రభాతవార్త** కరీంనగర్ నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలు ప్రశంసనీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు మీనాక్షి ఆసుపత్రి యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను వారు ఆవిష్కరించి మాట్లాడారు కనిపించే దేవుళ్ళు డాక్టర్లని వైద్యుల సేవలను వారు కొనియాడారు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న వైద్యులను వారు అభినందించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమాండ్ల మానస గంగాగౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానంపురం చందు మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ యువత నాయకులు నల్లాల అఖిల్ నాయకులు మునిగాల చందు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మావురం రాములు రాజేందర్ వార్త ఆపరేటర్ ఆవునురి కృష్ణంరాజు మీనాక్షిఆసుపత్రి ఇన్చార్జి ఎడ్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్నకుంట శాఖ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ సేవలు లావాదేవీలు ఆన్లైన్ మోసాలు సబ్సిడీలు లోన్లు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కె బెనర్జీ కృష్ణ బ్యాంకులలో ఖాతా తెరవడం ఎలా చెక్ బుక్ లో డీడీలు మరియు లావాదేవీల పై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారుప్రతి విద్యార్థికి బ్యాంక్ అకౌంట్ఓపెన్ చేయాలని సూచిస్తూ విద్యార్థుల తో అకౌంట్ ఓపెన్ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ బ్యాంక్ మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకే లక్ష్మణ్, రాజమోళి తదితరులు పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులు

**చొప్పదండి ప్రభాతవార్త** కరీంనగర్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ (అండర్ 14 ఇయర్స్) పోటీలలో ఉమ్మడి కరీంనగర్ బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించి బంగారు పత కం , ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించి వెండి పతకాలు సాధించారు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలవిద్యార్థులు ఎం. భీమేష్ ,సిహెచ్ కృష్ణ ,టీ తరుణ్ కుమార్ ఉమ్మడి జిల్లా బాలుర జట్టు కు ప్రాతినిధ్యం వహించి బంగారు పతకాలు, ఉమ్మడి జిల్లా బాలికల జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు విద్యార్థినిలు పి. మమత ,సిహెచ్. ఐశ్వర్య ప్రాతినిధ్యం వహించి వెండి పతకా లు సాధించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. నెట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు సిహెచ్ భీమేష్ ( ఏడవ తరగతి )ఎంపి కావడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీలో బంగారు పత కాలు, వెండి పతకాలు సాధించిన విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామవిద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.



## నేడు మూడు మండలాలలో త్రీఫేస్ విద్యుత్ లో అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త

జగిత్యాల 220 కేవి (హైదర పల్లి) కొత్త విద్యుత్ లైన్ నిర్మాణం కోసం 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పూ డూరు ,గంగాధర సరఫరా లో ఎల్, సి తీసుకోవడం కారణంగా, ఈ రెండు విద్యుత్తు సబ్ స్టేషన్ ల ద్వారా సరఫరా అయ్యే మల్యాల ,కొడిమ్యాల , పేగడపల్లి మండలాలలో ఈనెల 9 న ఉదయం 8 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో అంత రా యం ఏర్పడుతుందని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రంగు మహేందర్ తెలిపారు, దీనివలన మూడు మండలాల పరిధిలోని నందగిరి ,,పెగడపల్లి, ఎల్లాపూర్ ,బతికేపల్లి లింగాపూర్ ,మల్యాల, తకలపల్లి ,తాటిపల్లి కొండగట్టు ,పూడూరు, నమిలకొండ, తిరుమలపూర్, మద్దుట్ల, రాంపూర్ స్టేషన్ల పరిధిలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున రైతులు సహకరించాలన్నారు, కాగా సింగిల్ ఫేస్ మాత్రం యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు,

## కళ్యాణ లక్ష్మీతో ఆర్థిక భరోసా



**గంగాధర..ప్రభాత వార్త** గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. కల్యాణ లక్ష్మితో పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని అమ్మాయిల వివాహానికి భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే వివరించారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి కింద ఆర్థిక సహాయం మంజూరు అయింది. కల్యాణ లక్ష్మి అందజేసిన ఎమ్మెల్యేకు లబ్ధి దారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, ఏపిఎం పవన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య ,పడ్నాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, పడతపల్లి కిషన్, గునుకొండ బాబు ,చందు, కరుణాకర్ ,మధు, సతీష్ , శంకర్ , మ్యాక వినోద్ ,వేముల అంజి, రామంచ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- లడ్డూ తయారీ కేంద్రం తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త.

లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలని, భక్తులకు సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువాతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం విప్, కలెక్టర్ తదితరులు లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్టోర్ రూం, లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు, నెయ్యి, తయార విధానం, పరిసరాలు తనిఖీ చేశారు. రోజు ఎంత



నెయ్యి వినియోగిస్తున్నారు, ఎన్ని లడ్డూలు రోజు సిద్ధం చేస్తారని ఆరా తీశారు. ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. లడ్డూ నాణ్యత, పరిశుభ్రదత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.

# రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



బి ఆర్ ఎస్ నాయకుల అర్ధనగ్న ప్రదర్శన దోచుకుని దాచుకున్నందుకా అర్థం కావడం లేదని వేములవాడ రూరల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ అన్నారు బిఆర్ఎస్ నాయకుల అర్ధనగ్న ప్రదర్శన పై బుధవారం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచినటువంటి కాలంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని,తర్వాత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రుణమాఫీ నాలుగు దఫాలుగా చేస్తే అవి మిత్తి కిందికే పోయింది తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏకకాలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందని రైతులకు సంబంధించి ఎకరానికి రైతు భరోసా 12 వేల రూపాయలు నిర్ణయించగా 15 వేల రూపాయలు ఇవ్వాలని ప్రదర్శనలు చేసి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులను అన్ని రంగాలలో మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మేలు చేసేందుకు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు వీధులలో ధర్నాలు చేస్తున్నారని అన్నారు ప్రజలు బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రూరల్ మండల అధ్యక్షులు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రాధాకృష్ణ ,చల్ల సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సమల్ల రాజు, కమలాకర్, వినోద్,విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. బుధవారం వేములవాడ పట్టణంలో ఎస్ ఆర్ ఆర్ ప్రీమియం లీగ్ సీజన్ 4 విజేతలకు బహుమతుల ప్రధానోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు..వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.. త్వరలోనే మరిపెల్లి గ్రామంలో క్రీడాకారులకు క్రీడా మైదానం అందుబాటులోకి తీసుకువస్తానని పేర్కొన్నారు.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా పీడలపట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.. సీఎం కప్ ద్వారా క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు.

# మధ్యాహ్న భోజనానికి 10 వేలు ఆర్థిక సహాయం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా దూర ప్రాంతాల్లో నుంచి వచ్చే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో 45 రోజులు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా జరిగిన సమావేశంలో పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు విద్యార్థుల మధ్యాహ్న భోజన కార్యక్రమానికి 10 వేల రూపాయలు విరాళం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

# అంబేద్కర్ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంట్ స్తంభాన్ని తొలగించాలి

- వేములవాడ అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని మరొక చోటుకు తొలగించాలని వేములవాడ టౌన్ సెస్ ఏఈకి విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా చేస్తున్న గార్డెన్ మధ్యలో ప్రమాదకరమైన కరెంట్ స్తంభం ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువలన ఆ స్తంభాన్ని మరొక్క చోటుకు తొలగించి అంబేద్కర్ విగ్రహ చౌరస్తా అభివృద్ధికి సహకరించగలరని జేఏసీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, గుడిసె మనోజ్ కుమార్, చెర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బిజెపి జిల్లా అధ్యక్షుని పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు చిలువేరు గణపతి తండ్రి భీమయ్య బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి తమ నాయకులు బేతిగల్ గ్రామానికి చేరుకొని మృతుని భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ సర్పంచ్ గొట్టే ముక్కుల సంపత్ రావు, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు తో పాటు తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

## పేద అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసా సిఎంఆర్ఎఫ్

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేద అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసా సిఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కొనరావుపేట మండలం సుద్దాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎర్రవెల్లి రాములుకు మంజూరైన 18వేల రూపాయల చెక్కును బుధవారం ఆయనకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడే పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులకు సహాయం అందిస్తుందని తెలిపారు. చెక్కు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, మాజీ ఎంపిటిసి ఎర్రవెల్లి రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర రమేష్ గౌడ్, దొబ్బల దేవయ్య, మాసం జనార్ధన్, సోమిశెట్టి వెంకన్న, పల్లి బుచ్చి రాములు గౌడ్, మాసం చెన్నయ్య, ఎర్రవెల్లి ప్రసాద్, ఎర్రవెల్లి సందీప్, లక్ష్మణ్, నర్సయ్య తదితరులున్నారు.

## పేద అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసా సిఎంఆర్ఎఫ్

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేద అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసా సిఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కొనరావుపేట మండలం సుద్దాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎర్రవెల్లి రాములుకు మంజూరైన 18వేల రూపాయల చెక్కును బుధవారం ఆయనకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడే పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులకు సహాయం అందిస్తుందని తెలిపారు. చెక్కు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, మాజీ ఎంపిటిసి ఎర్రవెల్లి రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర రమేష్ గౌడ్, దొబ్బల దేవయ్య, మాసం జనార్ధన్, సోమిశెట్టి వెంకన్న, పల్లి బుచ్చి రాములు గౌడ్, మాసం చెన్నయ్య, ఎర్రవెల్లి ప్రసాద్, ఎర్రవెల్లి సందీప్, లక్ష్మణ్, నర్సయ్య తదితరులున్నారు.

## అనారోగ్యంతో మరణించిన రమేష్‌కు ఆర్థిక సహాయం అందజేత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలోని కోరెం గ్రామానికి చెందిన మారుపాక రమేష్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి తన చిన్ననాటి స్నేహితులు 15వేల రూపాయల ఆర్థిక సహాయం, వివిధ వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు గాజర్ల కిరణ్, రమేష్, నవీన్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు

### బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్

**రామగిరి ప్రభాతవార్త:**

మంథని నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహారిస్తున్నారని బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆరోపించారు. బుధవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో ప్రజాస్వామ్యం ఖునీ అవుతోందని విమర్శించారు. అనుమతి అడిగితె ఇవ్వరని ,సమావేశం అయితే అక్రమంగా కేసులతో వేదిస్తారని పేర్కొన్నారు. సెంటినరీకాలనీలో ఈ నెల 9న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అతిథిగా సమావేశానికి చట్టభద్దంగా అనుమతి కోరితే మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు అనుమతి నిరకరించారని తెలిపారు. ప్రతిపక్షాల గొంతునొక్కే కుట్రలు జరుగుతున్నాయని, కవిత సమావేశానికి అనుమతి నిరాకరించడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. నియంత పాలన ఎంతోకాలం సాగదని, ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు. రేపు నిర్వహించ తలపెట్టిన కవిత సభను తాత్కాలీకంగా వాయిదా వేస్తున్నామని, పోలీసులు అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా మరో తేదీని ప్రకటించి తెలంగాణ ఉద్యమ తల్లి విగ్రహానికి భూమిపూజ, బహిరంగ



సభ నిర్వహించి తీరుతామని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరబోయిన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైద్యున్ని సన్మానించిన గ్రామస్తులు

**మంథనిరూరల్ప్రభాతవార్త :**



మంథని మండలం మైదుపల్లి గ్రామ మాజీ గ్రామ సర్పంచ్ తమ్మిశెట్టి కవిత రమేష్, గ్రామస్తులతో కలిసి ఆర్ఎంపి వైద్యుడు మొగిలిని బుధవారం ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. గత 20 సంవత్సరాలుగా గాజులపల్లి గ్రామంలో వైద్య సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్న మొగిలి వైద్య వృత్తిని ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెట్టం రాజేశం, సోమారపు రమేష్, ఈసంపల్లి శ్రీనివాస్, లైశెట్టి శ్రీధర్, రాహుల్,రమేష్, తదితరులు,పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు ముందుకు రావడం ఆదర్శనీయం

**రామగిరి ప్రభాతవార్త:**



సెంటినరీకాలనీ లోని పన్నూరు సాయిరాం గార్డెన్ లో బుధవారం విశ్రాంత సింగరేణియుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర్ హాజరయ్యారు. విశ్రాంత ఉద్యోగులు ఒక కమిటీగా ఏర్పడి సమాజ సేవకు ఉపయోగపడేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిఎం సుధాకర్ రావును,సంఘం గౌరవ అధ్యక్షులు సురభి వెంకటేష్ ప్రసాదరావును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ శంకరయ్య రాజ సమ్మయ్య వేగోళపు మల్లయ్య చల్కల జవహర్ తోట మొండయ్య నూనె రాజేశం పట్నం సత్యనారాయణ, పాముల శేషగిరి, ఆదిగొప్పుల రాంచెందేర్,కొండ సమ్మన్న,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

**రామగిరి ప్రభాతవార్త:**



జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కె.నరేందర్ బుధ వారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎంపీడీవో శైలజ రాణి మండలంలో జరుగు తున్న పలు అభి వృద్ధి పనులు,సర్వ సభ్య సమావేశాల్లో చేసిన తీర్మా నాలు తదితర అంశాల గురించి వివరించారు. మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పంచాయతీల్లో శానిటేషన్, స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జడ్పీ సీఈవో ఆదేశించారు. ఇప్పటికే పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష జరిపామని, ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేపడుతున్నామని ఎంపీడీవో తెలిపారు. అనంతరం కార్యాలయ రికార్డ్స్ ను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. సూపరింటెంట్ ఉమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## గురుకులాలు సద్వినియోగం చేసుకోగలరు

**మంథనిరూరల్ ప్రభాతవార్త :**

గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బడుతున్న గురుకులాలలో 202526 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం,పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని ఆయన సూచించారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**రామగిరి ప్రభాతవార్త:**

ఈ నెల 9వ తేది గురువారం రోజున రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదిక ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు వరంగల్ తెలంగాణ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి.వేణుగోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చుటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మర్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్దీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నాం గం.1.00 వరకు స్వీకరించబడునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. టెక్నికల్ మెంబర్ కె రమేష్ ,ఫైనాన్స్ మెంబర్ చరణ్దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎం రామారావు లు ఈ వినియోగదారుల సదస్సులో పాల్గొంటారు.

## బోయినిపల్లి మండల కేంద్రంలో రోడ్డు భద్రతా మాసోత్సవం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశానుసారం మోటారు వాహన అధికారి వంశీధర్ బోయినిపల్లి మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వాహనాలకు రోడ్డు భద్రత వారోత్సవాల స్టిక్కర్లను స్వయంగా అతికించారు. మండలం లో గల ఆటోరిక్షా ట్రాక్టర్ సరుకు రవాణా వాహనాల ఓనర్స్, డ్రైవర్స్ కి ప్రయాణము లో తీసుకోవాల్సిన మెలుకువలు బాధ్యతల గురించి వివరించారు. బోయినపల్లి లో మోటారువాహనాల డ్రైవర్స్ తో ప్రతిజ్ఞ నిర్వహించి బాధ్యతను తెలియ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే వాహనం నడపాలని, ఫోర్ వీలర్ నడుపే సమయములో కారులో ఉన్న వారందరు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. సరుకు రావాణవాహనాలు అధిక లోడు వేయకూడదని, మద్యం తాగి ఎలాంటి వాహనాన్ని నడుపావద్దని మన కోసం మనము ఇంటికి క్షేమంగా రావాలని ఇంటివద్ద కుటుంబ సభ్యులు ఎదురుచుస్తారని మరిచిపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరంగా ఉండాలని, ఈ మాసం లో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, పిల్లలకు డ్రైవింగ్ ఇవ్వొద్దు అని తెలిపారు. పిల్లలు డ్రైవింగ్ చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, వాహనానికి సంబందించిన పత్రాలు భీమా, పన్ను, ఫిట్నెస్, పర్మిట్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా వాహనం నడుపు సమయములో వాహనములో వెంట పెట్టుకోవాలని, లేని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మోటారు వాహనాల తనిఖీ అధికారి జి. వంశీధర్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్ ప్రశాంత్, వాహన యూనియన్ అధ్యక్షులు పెగ్గర్ల సురేష్, వాహన ఓనర్లు పాల్గొన్నారు.



## సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జి.యం.లు

**రామగిరి ప్రభాతవార్త:**

సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం జీ.యం కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్లను రామగుండం3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు అందజేయబడునని తెలిపారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, బి.శ్రీనివాస్, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, డిజియంలు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.వి.సత్య నారాయణ, డిప్యూటి ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, ఇంఛార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## డివైడర్ ను ఢీకొట్టిన ఆటో

### – పలువురికి గాయాలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద బుధవారం తెల్లవారుజామున కూలీలతో వెళ్తున్న ఆటో డివైడర్ ను ఢీకొనగా ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న 13 మంది మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. కందుగుల గ్రామానికి చెందిన వీరంతా కూలీకి వెళ్తున్నారు. గాయపడ్డ మహిళలను 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

పెగడపల్లి, ప్రభాతవార్త:

అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, గల్ఫ్ బాధితులకు ప్రభుత్వం అందించే సహాయ ప్రోసిడింగులను లబ్ధిదారు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రాధాన్యమిస్తుందని అన్నారు. రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ ఏకకాలంలో చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ రూ .500 కి అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి వారంలో జీతాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముగింపు దశలో ఉందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయుటకై ఐదు సంవత్సరాల కాలపరిమితి ఉంటుందని, కానీ ప్రతిపక్షాల విమర్శలు అర్ధరహితమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమవడంతోనే ఎన్నికల్లో ఓటర్లు బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారని అయినను వారి అబద్ధపు మాటలు మానుకుంటలేరని అన్నారు. రైతు భరోసా పథకం రూ. 12 వేలు ప్రభుత్వం అందిస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి రైతు భరోసా ఎకరానికి 15 వేలు దశలవారీగా అమలు చేస్తామన్నారు. రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉంచి నాశనం చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి



హామీ అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో మహేందర్, ఆర్ఐలు శ్రీనివాస్, జమున, నాయకులు బుర్ర రాములు గౌడ్, ఒరగల శ్రీనివాస్, తాటిపర్తి శోభారాణి, కర్ర భాస్కర్ రెడ్డి, తడగొండ రాజు, సంధి మల్లారెడ్డి, అమ్మిరెడ్డి లక్ష్మీనారాయణ, కదారి తిరుపతి, పూసాల తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, సింగసాని స్వామి, చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్ ,దీకొండ మహేందర్, కుంచె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారమే గ్రామ పంచాయతీ తీర్మానం

పెగడపల్లి, ప్రభాతవార్త :



ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారమే రెండు గ్రామపంచాయతీలు చేయాలని గ్రామ పంచాయతీ తీర్మానం చేశామని ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించడం అర్ధరహితమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి తాటిపర్తి శోభారాణి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బతికేపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొండయ్య పల్లి, పుల్లయ్యపల్లి అనుబంద గ్రామాలు కొండయ్య పల్లి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ 2016 సంవత్సరంలో అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి అప్పటి మంత్రి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అందజేశారు. ఆయన సూచనతో కొండయ్య పల్లి లో గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ సేకరించడం జరిగిందని, అప్పటి ప్రజాభిప్రాయ సూచనతోనే గ్రామపంచాయతీగా కావాలంటూ పుల్లయ్య పల్లె , కొండయ్య పల్లె గ్రామస్తులు కోరడం జరిగిందన్నారు. అప్పటి తీర్మానం ప్రకారమే అక్టోబర్ నెలలో గ్రామసభ ఏర్పాటు చేసి, గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానం చేసి ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ కు తీర్మానం కాపీ అందజేయడం జరిగిందన్నారు. కానీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. అక్కడి ప్రజల ఆకాంక్ష మేరకే తీర్మానం చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాటిపర్తి శోభారాణి, ప్రభాకర్ రెడ్డి, మద్దెల విమల సుధీర్, మాజీ ఎంపీటీసీ ఎలగొండ కృష్ణ హరి, మాజీఉపసర్పంచ్ జక్కుల మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగే దొంగన్నట్లు దినేష్ వ్యవహారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

దొంగే దొంగనట్లు మద్దెల దినేష్ వ్యవహారం ఉందని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్, మడికొండ ఓదెమ్మ, మార్కాపురి సూర్య, శనిగరపు చంద్రశేఖర్, ఆసాల రమ, పడాల కనకరాజు, రేణికుంట్ల ప్రీతం, సిరిసిల్ల మల్లేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛంద సంఘం ముసుగు వేసుకొని ఆర్‌టిఐ అస్త్రాన్ని ఉపయోగించుకొని అనేక అక్రమాలకు పాల్పడుతున్న దినేష్‌ను చూస్తే గురివింద సామెత గుర్తుకు వస్తుందని తెలిపారు. దోపిడీకి మారుపేరు మద్దెల దినేష్ అని ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసునని, దళితునివని ప్రోత్సహిస్తూ పార్టీలో జిల్లా స్థాయి పదవులను అప్పగిస్తే పదవులు అడ్డంపెట్టుకొని పైసల దందా కొనసాగిస్తూ అడ్డమైన పనులు చేస్తూ పైకి చూడ సుద్దపూస లెక్క నటిస్తున్న నయ వంచకుడని ఘాటుగా విమర్శించారు. సమస్యలు పరిష్కరిస్తే దానికి పంచాయతీ పేరు పెట్టడం నీ అవివేకానికి నిదర్శనమని, నీ ఊరిలోని భూమి కోసం కూడా ఈ నాయకులే వచ్చి మాట్లాడాలని వారు మాట్లాడటం వల్ల నీకు ఆరు ఎకరాల భూమి వచ్చి విషయాన్ని మరిచిపోవడం దినేష్ అవివేకమని విమర్శించారు. మద్దెల దినేష్ సిపిఐ నాయకులపై చేసిన ఆరోపణలను నిరూపణ చేయడానికి నేడు ఉదయం 11గంటలకు మున్సిపల్ ఆఫీస్ టి జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు.

# ఈ నెల10న నృసింహాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

-దేవాలయంలో పూర్తైన ఏర్పాట్లు

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈనెల 10న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనుండగా, అందు కోసం దేవాలయంలో అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించేందుకు గత కొన్ని రోజుల నుండి అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.కార్యక్రమాల వివరాలు.ముక్కోటి ఏకాదశి రోజున ప్రాతఃకాలం 2.30 గం.కు దేవాలయంలో లక్ష్మీ సమేత శ్రీ యోగ ,ఉగ్ర నరసింహ స్వామి ,. శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల మూల విరాట్ లకు మహా క్షీరాభిషేకం నిర్వహిస్తారు.ప్రాతఃకాలం 4 గం.కు వైకుంఠ ద్వారం వద్ద పుష్ప వేదికపై ఆసీనులైన ముప్పురు స్వాములకు ప్రత్యేక పూజలు .ప్రాతఃకాలం 5 గం.కు మంగళ వాయిద్యాలతో శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిచే వైకుంఠ ద్వార దర్శన పూజ నిర్వహించిన అనంతరం వైకుంఠ ద్వారాన్ని తెరుస్తారు. ఉదయం 8 గం. స్వామి వార్ల ఊరేగింపు సేవ. అనంతరం శేషప్ప కళావేదికపై భక్తి సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇట్టి ఉత్సవాల్లో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లు హాజరవుతారని దేవస్థానం ఈవో శ్రీనివాస తెలిపారు. అలాగే భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ ప్రభావిత గ్రామాల సమస్యలను పరిష్కరించండి

**ఆర్ఎఫ్‌సిఎల్ సిఈఓకు ఎమ్మెల్యే వినతి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిఈఓ అలోక్ సింగల్‌కు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఆర్ఎఫ్‌సిఎల్ ప్రభావిత గ్రామాలు ఎల్లంపల్లి, లక్ష్మిపురం, వీర్లపల్లి తదితర గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్ ప్రభావిత గ్రామాల కమ్యూనిటీలు, సంక్షేమానికి సహకరించడంలో ఆర్ఎఫ్‌సిఎల్ ఎల్లప్పుడూ ముందుండాలన్నారు. ప్లాంట్ పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వీటిలో మౌలిక సదుపాయాలు, సరైన పారిశుద్ధం లేకపోవడం, తగినంత తాగునీటి సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి లేకపోవడం గమనార్హమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్‌సిఎల్ హెచ్ఆర్ సోమనాథ్, అధికారులు అజయ్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ఎన్‌టిపిసి ఎస్ఐ ఉదయ్, కాంగ్రెస్ మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, కాంగ్రెస్ పార్టీ, వివిధ విభాగాల నాయకులు తదితరులున్నారు.

# వ్యాన్ యజమానుల కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గురువారం వ్యాన్ యజమానుల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పెగడపల్లి, గొల్లపెల్లి, ఎండపల్లి, వెల్గటూర్ నాలుగు మండలాల వ్యాన్ యజమానుల కార్యవర్గ అధ్యక్షులుగా అనుమండ్ల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా వెల్మ సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బండారి రవీందర్, గౌరవ అధ్యక్షులుగా కొంగల రాజ నరేందర్ రెడ్డి, గౌరవ సలహాదారు తోడేటి తిరుపతి, కోశాధికారిగా ఎండి షరీఫ్, కార్యదర్శిగా పాకాల సుధాకర్, సంయుక్త కార్యదర్శి గా పోరండ్ల రాజేందర్, సలహాదారుల కర్నాల కాశీరాం, కార్యవర్గ సభ్యులుగా అనుమాండ్ల సంతోష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

మల్యాల సిఐ నీలం రవి

పెగడపల్లి, ప్రభాతవార్త;



పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై డ్రైవర్లకు సీఐ నీలం రవి, ఎస్సై సిహెచ్ రవి కిరణ్ బుధవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, వాహన చోదకులు, పోలీస్ సిబ్బంది సంపత్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు విడుదల చేయాలి

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండల కేంద్రంలో బుధవారం బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మలిదశ ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నారన్నారు రైతు రుణమాఫీ పై ఏలాంటి షరతులు లేకుండా అందరికీ రుణమాఫీ చేయాలన్నారు ఇప్పటివరకు 40 శాతం మందికి రైతు రుణమాఫీ కాలేద న్నారు, రైతు భరోసా అంటే రైతు పెట్టుబడి కి డబ్బులు ఇవ్వాలి అలాగే రైతుబంధు నిధుల వెంటనే విడుదల చేయాలన్నారు , కౌలు రైతులకు కూడా రైతుబంధు నిధులు కూడా విడుదల చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు బైరి మల్లేశం, ఎండ బెట్ల ప్రసాద్, అనంతుల గంగారెడ్డి ఒడ్నాల జగన్ సాంబారు గంగాధర్ మేకల జలంధర్ పాల్గొన్నారు

## రాముని గుండాల కొండపై 10న ముక్కోటి ఏకాదశి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 10న రామగుండంలోని రాముని గుండాల కొండపై గల శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు, శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. శుక్రవారం ఉదయం 6గంటల నుంచి స్వామివారికి అభిషేకాలు, అర్చన, విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10.30గంటలకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వేములవాడ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని నిర్వహించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- జాతర ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీతో కలిసి రివ్యూ**

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఓపెన్ స్లాబ్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడ నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కల్యాణ కట్ట, ధర్మగుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడలో ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు వమాజాతరను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. గత మహాశివరారతి ఉత్సవాలకు 2.50లక్షల మంది భక్తులు వచ్చారని, ప్రస్తుత సంవత్సరం 4లక్షల కంటే ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు నీడ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. క్యూలైన్లలో చేరిన భక్తులకు దర్శనం కోసం అధిక సమయం పట్టే నేపథ్యంలో వారికి పాలు అందించేలా మున్సిపల్ కమిషన్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ సూచించారు. టాయిలెట్స్ దగ్గర ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించి ప్రతి 15 నిమిషాలకు శుభ్రం చేసే విధంగా చూడాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే విఐపిలను ప్రత్యేక లైన్‌లో తీసుకొని వెళ్లాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. గతం కంటే 30శాతం అధికంగా బస్సు సర్వీసులు నడపాలని, భక్తుల రద్దీ ఆధారంగా డిపోమెనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆలయానికి సమీపంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, పొలాలను, రైతుల సంపూర్ణ సహకారంతో పార్కింగ్ ఏర్పాట్లను చేయాలని సూచించారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అదనపు కల్యాణ కట్టలు ఏర్పాటు చేయాలని, బద్ది పోచమ్మ ఆలయం, నాంపల్లి ఆలయం వద్ద అదనపు క్యూలైన్లు సిద్ధం చేయాలని, అవసరమైన భద్రత కల్పించాలని సూచించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రసాదం కౌంటర్‌లు, మరిన్ని చోట్ల ఏర్పాటు చేయాలని, గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేసులు ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, తాగునీటి సరఫరా ఉండాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు ఆక్రమణలు కాకుండా డ్రైవ్ పెట్టాలని అన్నారు. వేములవాడ ఆలయ ప్రధాన అర్చకులు భీమ శంకర శర్మ మహాశివరాత్రి జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాదవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**- మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సిఎం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్రంలో స్వశక్తి మహిళా సంఘాలచే 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రజా భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ట్రాన్స్ కో సిఎండి కృష్ణ భాస్కర్‌తో కలిసి మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడుతాయని, రానున్న కొత్త విద్యుత్ పాలసీ నేపథ్యంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లాలో ఆసక్తి గల మహిళా సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని, ఒక మెగా వాట్ ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని తెలిపారు. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4వేల ఎకరాల్లో సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఇక నుంచి అటవీ శాఖ పంపిణీ చేసిన భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నింటిన సమన్వయం చేసుకొని ఆర్థిక ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతర జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో సబ్ స్టేషన్ సమీపంలో మెగవాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వివరాలను రెండు రోజులలో అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ప్రిన్సిపల్ డాక్టర్ కెజె కిషన్ ఝా బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నో సంవత్సరాలుగా కళాశాల ఆవరణ మధ్య నుంచి ప్రవహిస్తున్న మురికి కాలువ కెడెవర్షన్ పనులు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీటి కోసం ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఈ వినతి తద్వారా కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలపై వెంటనే స్పందించి, పనులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, నాయకులు కాంపల్లి సతీష్, పాతపల్లి ఎల్లయ్య, గట్ల రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.సాంబశివ రావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్బారావు, సీనియర్ అధ్యాపకులు ఎన్‌సిసి లెఫ్టినెంట్ బి.తిరుపతి, పి.సవిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నరేష్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ శారద, డాక్టర్ శంకరయ్య, పి.శ్రీదేవి, డాక్టర్ సురేష్, వి.ఆంజనేయులు, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ రామకఅష్ణ, డాక్టర్ నరేష్, డాక్టర్ స్రవంతి, కే.అరుణ, ఎస్.సారయ్య తదితరులున్నారు.

# ఛీ.. ఇదేమి దుమ్ము రోడ్డు..!

**దుమ్మెత్తి పోస్తున్న మొగిలిపేట రోడ్డు**

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట ప్రధాన రహదారి గుంతలమయం కావడం తో గత నాలుగు నెలల క్రితం మరమ్మత్తుల పేరిట దుమ్ము తో కూడిన కంకర వేసి పనులు అర్ధంతరంగా నిలిపి వేసినారు. అటు నిర్మల్ జిల్లా రాక పోకలకు కూడ ఇదే ప్రధాన రహదారి కావడం తో వాహనాల రద్దీ జోరు గా కొనసాగడం వలన దుమ్ము చెలరేగి ఇండ్ల లోకి చేరడం, రహదారి పై కాలుష్యం నిండుకోవడంతో ప్రజలు అనారోగ్యలకు గురి అవుతున్నారు.దుమ్మెత్తి పోస్తున్న రోడ్డు తో ఈ సంక్రాతి కి తమ ఇండ్లలో పిండి వంటలు చేసుకొనేది ఎలా అంటూ మహిళలు వాపో తున్నారు. ఛీ... ఛీ... ఇదేమి ఊరు.. ఇదేమి దారి అంటూ పలు గ్రామస్తులు చిత్కారించుకుట్టున్నారని స్థానికులు వాపోతున్నారు.రోడ్డు పక్కన నివాసం ఉంటున్న వాళ్ళుశ్వాస కోశ రోగాల బారిన పడక ముందే అధికారులు పాలకులు పరిశీలించి రహ దారికి వెంటనే పూర్తి స్థాయిలో మరమ్మతులు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# లడ్డూ తయారీ కేంద్రంను తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం విప్, కలెక్టర్ తదితరులు లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్టోర్ రూం, లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు, నెయ్యి, తయారీ విధానం, పరిసరాలు తనిఖీ చేశారు. రోజు ఎంత నెయ్యి వినియోగిస్తున్నారు, ఎన్ని లడ్డూలు రోజు సిద్ధం చేస్తారు...? ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారో ఆరా తీశారు. లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలని, భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.

# క్లిష్టమైన సర్జరిని విజయవంతం చేసిన వైద్య బృందం

**- అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను జిల్లా వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ గత 3 సంవత్సరాలుగా గర్భసంచిలో పెద్ద గడ్డలతో బాధ పడిందని, ప్రభుత్వ ఆసుపత్రికి స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు చేయగా జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో వైద్య బృందం విజయవంతంగా ఆపరేషన్ చేసి దాదాపు కేజీ నర యాటిరైన్ ఫాబ్రియార్డ్స్ ద్వారా 2గడ్డలు, గర్భసంచిని తొలగించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శౌర్య, డాక్టర్ శ్రీధర్‌లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఆసుపత్రిలో గర్భసంచి సమస్యలకు సంబంధించిన శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.